RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 103 పేజీలు: 08 శనివారం 27 సెప్టెంబర్ 2025

# బీసీలకు 42% కోటా

## జీవో రిలీజ్ చేసిన రేవంత్ సర్కార్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరోసారి రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు బిసి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే జీవో నంబర్ 9 విడుదల కాగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే దశలో ఉంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించడంతో, ఈ నిర్ణయం అత్యవసరంగా మారింది.



# రేవంత్ రెడ్డి యూటర్న్ సీఎం

ప్రజా గొంతుక డెస్క్ ఆదాయం పెంచుకునేందుకు అడ్డదారులు వెతుక్కుంటున్న రేవంత్ సర్కార్.. ప్రజలపై పన్నుల భారం మోపుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారువందలకొద్దీ కొత్త బ్రాండ్లు వస్తున్నాయి అంటున్నారు.. అడ్డగోలుగా బ్రాండ్లను పెంచి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ప్రశ్నించారు. యూరియా ఇవ్వరు కానీ ఊరి ఊరికో మద్యం దుకాణం ఇస్తాం తీసుకోండి అంటోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పబ్బులు, క్లబ్బుల గురించి గబ్బుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. పబ్బులకు అనుమతి రద్దు చేయకపోగా కొత్త పబ్బులకు పర్మిషన్ ఇస్తూ కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి నువ్వు ఓ యూ టర్న్ సీఎం.. ఎన్నికల్లో చెప్పింది ఒకటి ఇప్పుడు చేస్తున్నది మరొకటి.. మైక్రోబ్రూవరీల ఆలోచన మానుకో రేవంత్ అని హరీశ్‌రావు సూచించారు.




# జూబ్లీహిల్స్‌లో గెలిచి తీరాలి



ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఖర్గేతో మహేశ్‌కుమార్ గౌడ్ చర్చించినట్టు తెలిసింది. కంటోన్మెంట్ తరహాలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ గెలిచి తీరాలని ఖర్గే అన్నట్లు, గెలుపు గుర్రానికే టికెట్ ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది.

# నేడే స్థానిక షెడ్యూల్?

ప్రజా గొంతుక డెస్క్ శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల ఏర్పాట్లపై ఎస్ఈసీ కార్యాలయంలో సీఎస్, డీజీపీ, పీఆర్, రెవెన్యూ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కమిషనర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో అన్ని అంశాలపై పూర్తి స్పష్టత వచ్చాక, ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకుని, సాయంత్రానికల్లా ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేస్తారని సమాచారం. షెడ్యూల్ విడుదలైతే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ పట్టణ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వస్తుంది.

# లాజిస్టిక్స్ హబ్ ఏపీ

ప్రజా గొంతుక డెస్క్ లాజిస్టిక్స్, రవాణా, పరిశ్రమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, టూరిజం రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తంచేశారు. తెలుగువారంతా నంబర్‌వన్‌గా ఉండాలని, ప్రపంచంలోనే భారత్ ముందుండాలని చంద్రబాబు ఆకాంక్షించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27సెప్టెంబర్2025

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిది.



ఎమ్మెల్యే సునీతా రెడ్డి.ప్రజా గొంతుక// నర్సాపూర్// సెప్టెంబర్ 26// సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులకు 6,60,000 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సునీతా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిది ఒక భరోసా లాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కవిత అమర్ సింగ్,సంతోష్,బిక్షపతి,ఆంజనేయులు, రాం చందర్,సాయగౌడ్, కొండల్ రెడ్డి,గౌరీ శంకర్,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

# మద్యం దుకాణాలకు దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రభుత్వం మద్యం దుకాణాలకు దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.దరఖాస్తులను ఈ నెల 26 నుంచి ఆక్టోబరు 18 వరకు స్వీకరణకు గడువు.ఆక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్దతిలో ఎంపిక.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తెలంగాణలోని 2620 మద్యం దుకాణాలకు దరఖాస్తు ఆహ్వానం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.మద్యం దుకాణాలకు 26 సెప్టెంబరు 2025 నుంచి ఆక్టోబరు 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.ప్రతి దరఖాస్తుకు రూ. 3,00,000 రూ. మూడు లక్షలుగా ఎక్సైజ్‌శాఖనిర్ణయించింది.దరఖాస్తు ఫారంతోపాటు రూ. 3 లక్షల డీడీ, లేదా రూ. 3 లక్షలను చలాన్ రూపంలో చెల్లించిన రసీదు జత పరుచాల్సించి ఉంటుందని ఎక్సైజ్‌శాఖ పేర్కోంది.ఒకరు దరఖాస్తులెన్నైనా చేసుకునే అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్నీ మద్యం దుకాణాకైనా దరఖాస్తులను వేసుకునే అవకాశం కల్పించారు.2620 మద్యం దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీలకు 10శాతం ఎస్టీలకు 5 శాతంగా రిజర్వేషన్లు కల్పించారు.రిజర్వేషన్ కల్పించిన దుకాణాల్లో దరఖాస్తు చేసుకునేవారు ప్రధానంగా కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ. 3 లక్షల డీడీ, లేదా చలాన్ జతపరుచాల్సి ఉంటుంది.కుల ధృవీకరణ పత్రం సమయానికి అందని పక్షంలో వారు నవంబరు15 తేదీ వరకు అందజేయాల్సి ఉంటుంది. అండర్ టేకింగ్ పత్ర జాత పరచాల్సి ఉంటుంది.డీడీలు,లేదా చలాన్ల ను డీపీఓ ( జిల్లా ప్రొహిబిషనర్ అండ్ ఎక్సైజ్ అధికారి) పేరున తీయాల్సి ఉంటుంది.దరఖాస్తు ఫారాలను డీపీఓ కార్యాలయంలో కాని, డిప్యూటి కమిషనర్ కార్యాలయం కాని, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాడానికి అవకాశం కల్పించారు.దరఖాస్తులను రిజిస్ట్రర్ పోస్టు,మెయిల్ ద్వారా పంపిస్తే దరఖాస్తులను.స్వీకరించబడవు.దరఖాస్తులు అందజేసిన వారికి వెంటనే దరఖాస్తు రసీద్‌తో పాటు ఆక్టోబరు 23న డ్రాలో పాల్గనడానికి అవసరమైన ఎంట్రీ పాసు రసీద్ ఇస్తారు.

# కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో ముస్లిం మైనారిటీ లకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మహిళలు ఆర్థికంగా ముందుండాలని ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కుట్టుమిషన్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో 'స్వస్థ్ నారి శశక్త్ పరివార్' కార్యక్రమం




ఖకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం (సెప్టెంబర్ 26, 2025) కొత్తగూడెం జిల్లాలోని రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో "స్వస్థ్ నారి శశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆరోగ్య కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, డాక్టర్ జి. వాణి (చర్మవ్యాధుల నిపుణురాలు) హాజరై చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. రోగుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ. రాముతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ అభియాన్ ద్వారా మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు...



బానోత్ జ్యోతి నాయక్ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హైదరాబాద్: సెప్టెంబర్:26 అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు.ఈ మొక్కలు నాటే కార్యక్రమం మన జూబ్లీహిల్స్,ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బానోత్ జ్యోతి నాయక్ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్, సీనియర్ నాయకులు నాగేష్, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రావు, డివిజన్ అధ్యక్షులు విజయ్, రీనా, శ్రీనివాస్ యాదవ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వీర నారి చాకలి ఐలమ్మ గారి 137 వ జయంతిని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలో వీరనారి సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డినెక్కొండ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న చాకలి ఐలమ్మ 137 వ జయంతిని పురస్కరించుకొని ఆవిష్కరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం దోపిడీ నుండి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరవలేనిదన్నరు దొరల దోపిడీ నుండి రజాకారుల వికృత చేష్టల నుండి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం రాబోయే తరానికి ఆదర్శంగా ఉందన్నారుఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, వర్కింగ్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను, అనుముల శ్రీధర్ రెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, దొడ్డ విజయ్, తాళ్లూరు నరసింహస్వామి, యూత్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, రాము, ఈదునూరి ప్రభాకర్, కదురు మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, మహమ్మద్ అన్వర్, మొహమ్మద్ అష్ఫల్ షేక్, యాకుబ్ పాషా, పాషానేతుల సారంగపాణి, పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపల్లి భాస్కర్ , ఈదునూరి దిలీప్, ఉప్పిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, రావుల రాజు, బానోతు వీరన్న, లావుడే లావుడ్యా, రమేష్ ,రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నెక్కొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వీరనారి సాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతొలి భూ పోరాటానికి నాంది పలికిన తెలంగాణ వీర వనిత తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం రజకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, మరియు కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రజక సంఘ అధ్యక్షులు రామారపు వీరస్వామి, తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి యాకయ్య, కొనేజేటి బిక్షపతి, కారింగుల సురేష్, దేవనబోయిన వీరభద్రయ్య, రామారపు శోభ పుండరీకం, పలుసం నవీన్, గాదే భద్రయ్య, రామారపు లక్ష్మీనారాయణ, రామారపు భద్రయ్య, రామారపు రాము, బొడ్డుపల్లి రాజు, బండారి రమేష్ యాదవ్, రామారపు రమ, రేగుల అశోక్, గంద్రకోటి నరేందర్, పొట్లపెల్లి సురేష్, రామారపు విజయ్, కోడూరి నగేష్, రామారపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## రామకృష్ణాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి
# ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శు క్రవారం రామకృష్ణాపూర్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ. రైతాంగ. సాయుధ పోరాట యోధురాలు .వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ గారి. 130వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు విగ్రహానికి పలువురు సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు. నడిగోట తిరుపతి గౌరవాధ్యక్షులు మడికంటి రాజయ్య మహిళా అధ్యక్షురాలు జాలిగాపు రాజేశ్వరి కోశాధికారి కంచర్ల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు పైతర ఓదలు మాజీ కౌన్సిలర్ పోగుల మల్లయ్య మాజీ వార్డ్ నెంబర్ ఆత్మకూరు మహేందర్ సభ్యులు కనకయ్య రాకేష్ జంగంపల్లి ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలి.అదేవిధంగా ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండి మలేరియా,డెంగ్యు,టైఫాయిడ్ జ్వరాలు రాకుండా ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా ప్రతి రోజు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని అన్నారు.రైతులు పొలాల గట్ల వెంబడి తగిన జాగ్రతలు వహిస్తూ పాము కాటుకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు.రెండు రోజులకి మించి జ్వరం గనక ఉంటే తప్పని సరిగా దగ్గరలో ఉన్న ఆస్పత్రిని సందర్శించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు మరియు రక్త పరీక్షలు కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని,ఆరోగ్యం పట్ల ప్రజలు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

# స్టాటర్స్ అడ్డాను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి మేనల్లుడు మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న స్టార్టర్స్ అడ్డ కేఫ్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే కేఫే ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ ఎమ్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, హరి కిరణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ముఖ్యఅతిథిగా కొల్లి మాధవి

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడజి మున్సిపాలిటీలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ రోజు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు ' శ్రీ" బుద్ది శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సేవా పక్షంలో భాగంగా జిల్లా మేధావుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.లి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌ" శ్రీమతి' శ్రీ" కొల్లి మాదవి హాజరయ్యారు.తదుపరి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం "శ్రీ' కె."మాదవి మాట్లాడుతూ..పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సాధారణ ప్రజల కోసం, సమాజంలో చివరి అంచున ఉన్నవారి కోసం ఆలోచించిన మహానుభావుడు,ఆయన అంత్యోదయ తత్వం 'చివరి వ్యక్తి అభ్యున్నతి' అనే ఆలోచన నేటికీ దేశానికి మార్గదర్శనం చేస్తోందని అన్నారు. ప్రతి కార్యకర్త ఆయన బాటలో నడవాలని"వారి ఆలోచనలే మన బీజేపీకి బలమైన పునాది"అని పేర్కొన్నారు.తరువాత జరిగిన మేధావుల సదస్సులో కే మాధవి మోదీ11ఏళ్ల సుపరి పాలనలో పారదర్శకత, అవినీతి రహిత, సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధానంగా నిలిచాయి అని వివరించారు. సింగరేణి కార్మికులు రాత్రి పగలు కష్టపడి దేశానికి "బొగ్గు సరఫరా చేస్తున్నారన్నారు, వారి శ్రమ వల్ల పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తోందని, భద్రత, వైద్యం, గృహ వసతి, బోనస్ ,పింఛన్ సౌకర్యాలను అందిస్తోందని. భవిష్యత్తులో కూడా వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుశ్రీ బుద్ధి శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ..దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలను ప్రతి కార్యకర్త జీవన సూత్రంగా తీసుకోవాలి. బీజేపీ యొక్క ప్రతి అడుగు పేదల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే మనం కూడా ప్రజలతో మమేకమై కష్టనష్టాలను అర్థం చేసుకుంటూ కృషి చేయాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. సేవా పక్షం కార్యక్రమ కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమలరెడ్డి, రాష్ట్ర నాయకులు, బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శ్రీ గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శ్రీ తోట నరేష్ పటేల్, జిల్లా కార్యదర్శి శ్రీ డొంకెన రవీందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు, వివిధ రంగాలలోని మేధావులు గురువులు, కవులు, కళాకారులూ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# భాగ్యరధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భాగ్యరధి కాలేజీ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను అందంగా అలంకరించి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణం బతుకమ్మలతో పూల సువాసనలతో కళకళలాడింది.కార్యక్రమానికి ప్రధానాధ్యక్షులుగా కాలేజీ ప్రిన్సిపాల్ శనవీన్ రాజ్, డైరెక్టర్ శ్రీ నల్ల జై శంకర్ గౌడ్ లు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. అలాగే బోధనా, బోధనేతర సిబ్బంది అందరూ ఈ వేడుకలో భాగమై, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగని ఇలాంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడంతో పాటు, ఐక్యతను పెంచుతాయన్నారు.డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ..... "విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల ఆసక్తి చూపడం ఎంతో ఆనందకరం. ఈ తరహా కార్యక్రమాలు మన సంస్కృతిని తరతరాలకు అందిస్తాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో కాలేజీ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్ బహిరంగ లేఖ



మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నీతివంతమైన నిజాయితీ వంతమైన పాలన చేయడానికి ప్రయత్నం చేయాలనుకుంటే ప్రభుత్వ భూములలో పేదలు కట్టుకున్నటువంటి 60 గజాల 80 గజాల 100 గజాల ఇండ్లను కూల్చకుండా అవే ఇండ్లకు మీ మూడు రంగుల కలర్ వేసుకొని ఇందిరమ్మ ఇల్లు వాళ్లకి ఇచ్చినట్టుగా పట్టాలు ఇవ్వండి,నిజమైన పేదలకుమాత్రమేఇది ప్రభుత్వ బాధ్యత పేదరిక నిర్మూలన అవసరం! ఎన్ని ప్రభుత్వాలు మారినా లక్షల కుటుంబాలు దుర్భరమైన జీవితాన్ని తెలంగాణలో గడుపుచున్నాయి, ఒక్కసారి నిజాయితీగా మనసుపెట్టి ఆలోచించండి 60 గజాల రేకుల ఇండ్లలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఉంటున్నారంటేనే ఎంత దయనీయమైనటువంటి పరిస్థితి ఉంటే అలా బ్రతుకుతారు, ప్రజల కోసం ప్రభుత్వం పని చేయాలి కదా! మానవత్వం లేని మనుషులుగా పనిచేయడం రాక్షస తత్వం అనబడుతుంది... స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా పేదరిక నిర్మూలన చేయలేని అసమర్థులు పాలించారు ఈ రాష్ట్రాన్ని అని రుజువు చేస్తున్నాయి కదా..! 60 గజాలలో ఉన్న రేకుల ఇండ్లలో నివసిస్తున్న జీవితాలు..2400 కోట్ల రూపాయలు ఒకే ఒక వ్యక్తికి రుణమాఫీ చేయించారు కదా! అతను సంపన్నుడే కదా!! ఇంకా బయట పడని సంపన్నులకు దోచి పెట్టిన రహస్యాలు ఎన్ని ఉన్నాయో! మీరు హైడ్రా ద్వారా కూల్చుచున్న గుడిసెలలో ఉన్న వారు నూటికి ????.??% బీసీ, %ాజ, ౕ% పేద ప్రజలు కాదా? హైడ్రా తీసుకవచ్చి ఇప్పటివరకు ఒక్క చెరువు నైనా పూర్తిగా రక్షించ గలిగారా? కనీసం ఒక్క చెరువుకు కూడా ఎఫ్ టి ఎల్ పరిధిని బఫర్ జోన్ పరిధిని ఇప్పటివరకు మీరు నిర్ణయించలేదు ఎందుకు? ఎవరి ప్రయోజనాల కోసం,ఇక మాజీ ఎమ్మెల్యేలవి ప్రస్తుత ఎమ్మెల్యేలవి కమర్షియల్ భవనాలు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న విషయం కూడా మీకు తెలుసు వారిపైన ఎందుకు అమితమైన ప్రేమ... చట్టం పేదవారికి ఒకరకంగా సంపన్నులకు ఒకరకంగా ఉంటుందా..? హైదరాబాద్ నగరం చుట్టూ ఇంకో న ??వందల చెరువులు పాక్షికంగా కబ్జాలకు గురి అయిపోయినవి వాటి సంగతి తేల్చ గలరా?జీవో ???? జీవో ???? లో అప్పటి ప్రభుత్వంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులకు వేల గజాల స్థలాలను అతి తక్కువ ధరకు కట్టబెట్టింది నిజం కాదా!! వారిలో కొందరు ఇప్పుడు మీ పార్టీలో చేరిన విషయం కూడా తెలిసిందే" ఆ విషయాన్ని కూడా ఎందుకు బయట పెట్టడం లేదు.



# చర్ల మండలంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోచర్ల టౌన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతిని చర్ల మండల బడుగు బలహీన వర్గాలు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది భూమికోసం భుక్తి కోసం తెలంగాణ రైతాంగ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి నీ స్మరిస్తూ ఆమె ఆశయాలను కొనసాగిస్తామని. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్ల మండల రజక సంఘం నాయకులు రేఖల సుధాకర్. సంత పూరి సురేష్.ఆర్.వి.రమణ మహిళా నాయకులు గుడి కందుల ఝాన్సీ. సంతపూరి భాగ్యవతి ఉమా.నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు.జిల్లా నాయకులు గోరింట్ల వెంకటేశ్వరరావు.గంట్రెడ్డి సూర్యనారాయణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు.మచ్చ సీసీరాజా రామ్మూర్తి సీనియర్ కొంగురు రమణారావు.తెలంగాణ ఉద్యమకారులు కొట్టే నాగేశ్వరరావు.పద్మశాలి సంఘం నాయకులు బొజ్జ నాగేశ్వరావు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరుకొండ సందీప్ ధర్మరాజుల సాంబ.కుల సంఘాల నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ,దసరా ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వానాలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు తన నివాసం వద్ద శుక్రవారం గాజులరామారం,షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. అలాగే వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు ముఖ్యతిథిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే ను కోరారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, శేఖర్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్ప, నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్లు విముక్తి కోసం తెలంగాణ రైతుల విముక్తి కోసం పోరాడిన వీరా నారిమణి ఐలమ్మ బడుగు బలహీన వర్గాలో పుట్టి ధైర్య సహసాలతో పోరాటం చేసిన మహిళ మనం ఏప్పుడు కూడా త్యాగ మూర్తులను మర్చిపోకుండా స్మరించుకొంటు ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు %ాణ% అజీజ్ గొర్ల రాజబాబు.ఎడ్ల రామదాసు కాకి అనిల్.పంజా రాజు.తడికల బుల్లేబ్బాయి.కట్టం కన్నారావు.బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు.యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్నమూరి సృజన.టౌన్ కార్యదర్శి కుక్కడపు సాయి.అంకాల శ్రీనివాసరావు. మైపవెంకటేశ్వర్.రజక సంఘ నాయకులు రేగల సుధాకర్.సంతపూరి సతీష్.రమణ తదితరులు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం27సెప్టెంబర్2025

### శ్రీ రమా సహిత సత్యనారాయణ ఆంజనేయ స్వామి దేవాలయం మహాలక్ష్మి అవతారంలో దుర్గ మాత,కుంకుమపూజ ఘనంగా

ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 డివిజన్ సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు.ఈరోజు అమ్మవారి అవతారం: మహాలక్ష్మి రూపం.ఘనంగా కుంకుమపూజ కార్యక్రమం నిర్వహణ.భక్తుల సందోహంతో ఆలయం కిక్కిరిసిన దృశ్యం. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవీ నవరాత్రుల్లో భాగంగా ఈ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు.ఉత్సవాల భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ కుంకుమపూజ కార్యక్రమంలో భాగమయ్యారు. భక్తజనసందోహంతో ఆలయ పరిసరాలు సందడి చేశాయి. అమ్మవారి దర్శనం కోసం దూరదూరాల నుండి భక్తులు తరలివచ్చారు.అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. మహాలక్ష్మి అవతారంలో దేవి అలంకారం అందరినీ ఆకట్టుకోగా, కమిటీ సభ్యులు శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలు అత్యంత వైభవంగా మహా అన్న ప్రసాదం నిర్వహించినారు ఆలయ కమిటీ సభ్యులు సిరందాసు వెంకటేశ్వర్లు ముశిని రమేష్ అప్పం అజయ్ ఇదం రవి గుండు కృష్ణ అప్పం ప్రకాష్ రాపోలు రామకృష్ణ మునగపాటి భరత్ పున్న అశోక్ తదితరులు పాల్గొన్నారు .





# ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? మంత్రులకు,ఎమ్మెల్యే కు సిపిఎం సూటి ప్రశ్న!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యే కు సిపిఎం సూటి ప్రశ్న!రోడ్ల దుస్థితి పై సిపిఎం ఆధ్వర్యంలో "మహా రాస్తారోకో" భారీగా నిలిచిపోయిన వాహనాలు.ఇసుక అమ్మకం పై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు.ఇసుక లారీల వల్ల భద్రాచలం నుంచి చర్ల మీదుగా వెంకటాపురం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ద్వంసమై అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, శుక్రవారం నాడు సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మహా రాస్తారోకో నిర్వహించారు, దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు, భద్రాచలం ఎమ్మెల్యేకు నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదన్నారు,రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక లారీల వల్ల వచ్చే ఆదాయం పై ఉన్న శ్రద్ధ రోడ్ల నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా భద్రాచలం నియోజకవర్గంలో అబివృద్ది ఆగిపోయిందన్నారు,భద్రాచలం నియోజకవర్గ ప్రజలు భద్రాచలం నుంచి వాజేడు కు వెళ్ళాలంటే 120కి, మీ ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని నాయకులు స్పష్టం చేయడంతో సుమారు గంటకు పైగా రాస్తారోకో కొనసాగింది,ఎస్ ఐ ఆందోళన వద్దకు వచ్చి నాయకత్వంతో చర్చలు జరిపారు,ఈ చర్చల్లో నాయకులు పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని,ఇసుక లారీలను నియంత్రించాలని, శాశ్వతంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు,తహసీల్దార్,సిఐ లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు,అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ రాస్తారోకో ఆరంభం మాత్రమేనని అన్నారు, ప్రభుత్వం దిగి వచ్చి రోడ్ల సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ నెల 29న దుమ్ముగూడెం నుంచి భద్రాచలం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు,ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా కార్యదర్శి కాలంగి హరిక్రిష్ణ,సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్,బందెల చంటి,తాటి నాగమణి, శ్యామల చంద్రం,షారోని,వరలక్ష్మి, ముత్తయ్య,కాంతయ్య,సమ్మక్క, రాంబాబు,పూనెం నరసింహారావు, రమాదేవి,మల్లారపు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.








## పోరాట స్ఫూర్తినింపిన సివంగి చాకలి ఐలమ్మ

పెత్తందారి విధానాలను వ్యతిరేకించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ.డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,మండల రజక సంఘం మండల అధ్యక్షులు టి రాములు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు,ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీర వనిత,సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ,చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.పెత్తందారి విధానాలను వ్యతిరేకించి ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని వినిపించి,తెలంగాణ పౌరుషాన్ని,త్యాగాన్ని,పోరాటాన్ని,భావితరాలకు అందించి, కారంపొడి,రొకలిబండ లను తన ఆయుధాలుగా మార్చికొనిదొరలను వారి గడీలనుంచి ఉరికించిన వీరవనిత పోరాట స్ఫూర్తినింపిన వీర సివంగి చాకలి ఐలమ్మ అని అన్నారు.అదేవిధంగా ఐలమ్మ విగ్రహం కోసం మా వంతు సహాయం కచ్చితంగా చేస్తామని అన్నారు.ముఖ్యంగా హైదరాబాద్ లో కోటి మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు రావడం మహిళలందరికీ స్ఫూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి హర్ష%శ% వ్యక్తం చెశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు,వివిధ సంఘాల ముఖ్య నాయకులు,రజక సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడాలని కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ, ఐ.ఎ.ఎస్ ని మల్లాపూర్ డివిజన్లో కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూమి కాపాడాలని కోరుతూ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి కలవడం జరిగినది అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టీఎస్ఐసికీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ ఎఫ్ సివారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది ఈ స్థలాన్ని అప్పట్లో టి ఎస్ ఐ ఐ సి మౌలాలి ఐ ఎ ఎల్ ఎ వారికీ ప్రభుత్వం వారు అప్పగించాడము జరిగింది అని ఆయన అన్నారు.ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ కానీ పార్కును కానీ అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఎన్ ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడ నీ ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం : నెమలి అనిల్‌కుమార్



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్,మల్లాపూర్ డివిజన్ ఎస్సీ బస్తీలో గతంలో "బస్తీ బాట" కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం భూగర్భ డ్రైనేజీ పనులను లిఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో ఈరోజు పూర్తి చేసామని, ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రధాన లక్ష్యం అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్అన్నారు,ఈ సందర్భంగా బస్తీ వాసులు నెమలి అనిల్ కుమార్ ని ఆత్మీయంగా సత్కరించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.కార్యక్రమంలో బస్తీ వాసులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుక





గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నేడు రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ(చిట్యాల ఐలమ్మ) 130వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కాలకోట సత్యం ఉపాధ్యక్షులు శాతల్ల తిరుపతి రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ కట్కూరి రామయ్య శాతల్ల భూమయ్య ఒగులపురం నర్సయ్య నేరెళ్ల చంద్రయ్య శాతల్ల మహేష్ రామడుగు రఘుపతి కట్కూరి మహేష్ రామడుగు తిరుపతి శాతల్ల వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## రంధమునిపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం అధ్యక్షుడు రాగల్ల రాములు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ భూ పెత్తందారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఐలమ్మ కుటుంబని ఎన్ని చిత్ర హింసలు పెట్టిన ఎత్తిన జెండా దించని వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు.గత ప్రభుత్వం ఆమె చరిత్రనుగుర్తించి పాఠ్య పుస్తకాల్లో చేర్చిందని.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ యూనివర్సిటీకి ఐలమ్మ పెరుపెట్టరాని గుర్తు చేశారు ఈ సందర్భంగా వచ్చిన ప్రజా ప్రతినిధులకు గ్రామ పెద్దలకు శాలువ కప్పి సన్మానం చేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అక్క చెల్లెలు మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు



## డీఈవో విజయకుమారీ ని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలోని కనీస అవసరాలు మెరుగు పడాలని కోరుతూ ముఖ్యంగా సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను, జిల్లా పరిషత్ హై స్కూల్ లో వంటగదిని నిర్మించాలని అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాధికారి విజయ కుమారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు.అదేవిధంగా పాత జిల్లా పరిషత్ హై స్కూల్ గదుల నిర్మాణాన్ని వచ్చే అకాడమిక్ ఇయర్ వరకు, ప్రభుత్వ నిధులు, సర్వ శిక్ష అభియాన్ నిధులతో కానీ త్వరగా గదులను పూర్తి పూర్తిచేసి వచ్చే అకాడమీ క్లియర్ లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఈవో ను కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి కోరడం అయినది

## స్కందమాత శ్రీ లలితా దేవి అవతారంలో దర్శనమిచ్చిన నవదుర్గ అమ్మవారు



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో నవదుర్గ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు అమ్మవారు స్కందమాత (శ్రీ లలితా దేవి) అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉదయం స్థాపిత దేవతల పూజ మహా పూజ ఒడిబియ్యం పచ్చని పుష్పములతో అర్చన పూలతో అలంకరణ మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ నైవేద్యం అలషంత గుడాలు పులిహోర మధ్యాహ్నం అన్న ప్రసాదం అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం పులిహోర సాయంత్రం హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదం సమర్పించారు పూజల అనంతరం అమ్మవారికి మంగళహారతి తీర్థ ప్రసార విధాతరణ కార్యక్రమాలు కనుల పండగ జరిగాయి ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పల్ల వెంకరెడ్డి జాతీయ కార్యదర్శి

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 26(ప్రజా గొంతుక:చండీగఢ్‌లో సెప్టెంబర్ 21 నుండి 25 వరకు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మహాసభలలో కామ్రేడ్ పల్ల వెంకరెడ్డి ఏకగ్రీవంగా జాతీయ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ ఎన్నికతో పార్టీ కార్యకర్తల్లో ఆనందం నెలకొంది.జాతీయ స్థాయిలో ప్రధాన బాధ్యతలు స్వీకరించిన పల్ల వెంకరెడ్డిని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘనంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూలదండలతో సత్కరించారు. నినాదాలతో ఎయిర్‌పోర్టు మారుమోగింది.అలాగే ఇదే మహాసభలలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్యను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. దీనితో జిల్లా పార్టీ శక్తి మరింత బలపడిందని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ, మహాసభలకు హాజరైన ఎమ్మెల్సీ సత్యమన్న, పానుగంటి పర్వతాలు, పుస్తకాల నర్సింగ్ రావు, కె రామస్వామి, టి రామకృష్ణ వంటి నాయకులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఐక్యతకు ఈ మహాసభలు కొత్త బాటలు చూపించాయని ఆయన పేర్కొన్నారు.మండల కార్యదర్శి నర్రగిరి శంషాబాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె చందు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ కలిసి మాట్లాడుతూ, పల్ల వెంకరెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం రంగారెడ్డి జిల్లాకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. జంగయ్య ఎంపిక కూడా జిల్లాకు మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఇవాళ రేపు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉంది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.. దయాకర్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి ఇవాళ రేపు వచ్చే రెండ్రోజులు అత్యంత భారీ ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పుల దయాకర్ మాట్లాడుతూరానున్న రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కావున అందరూ జాగ్రత్తగా ఉండాలి .ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్ళకూడదు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్నవారు వర్షం తగ్గే వరకు బంధువుల ఇండ్లలో ఉండగలరు.విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండగలరు.చేపల వేటకు చెరువులు,కల్వర్టు వద్దకు వెళ్ళవద్దు అని వాతావరణ కేంద్రం తెలిపింది

# పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలనిఉద్దేశంతోరాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసింది

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 26) పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. మంజూరైన ఇండ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న పురోగతిని సంబంధిత హౌసింగ్ ఏ.యి ని అడిగి తెలుసుకున్నారు.జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు: అయ్యే విధంగా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు.ఈ కార్యక్రంమలో సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 వ జయంతి





గండీడ్ సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకన్న గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య,రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నారాయణ, గ్రామ గౌరవ అధ్యక్షుడు రాములు, శీనయ్య,బాల్ రాజ్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నబాద్ వెంకటయ్య, వెంకట్ రాములు, మన్సూర్ పల్లి శ్రీనివాస్ కేశవులు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధ/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:26 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డు బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలసందర్భంగా కొలువుదీరిన దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు మరియు చవ్వాకుల రాజు, వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, సైదులు, బాలకృష్ణ ,నవీన్, క్రాంతి చారి వర్కాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాపన్నపేట వ్యాపారంగంలో ముందుండాలి..

పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో ఎంపీ సురేష్ షేట్కర్. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి.. ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 26) పాపన్నపేట...పాపన్నపేట మండలం వ్యాపార రంగంలో ముందుండాలని, వ్యాపార0లో పోటీ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కర్. మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.., మండల కేంద్రమైన పాపన్నపేటలో గణేష్ హెచ్ పి పెట్రోల్ బంక్ ను వారి చేతుల మీదుగా ప్రారంభించారు... కార్యాలయం ప్రారంభించిన అనంతరం వాహనాలలో డీజిల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్నపేట ఇప్పుడిప్పుడే అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు.. ప్రతి ఒక్కరు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పాపన్నపేటను వ్యాపారంగంలో అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యజమాన్యం. రాజశేఖర్. మహేందర్. నాయకులు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి.. ప్రశాంత్ రెడ్డి. శ్రీకాంత్. గోవిందు నాయక్.. నిట్టలాక్షప్ప. బాపిరెడ్డి. ఆకుల శ్రీనివాస్. ఎండీ గౌస్. బి కొండ రాములు. రమేష్ గౌడ్. నాగరాజ్. బాబర్. షాహిద్ పాషా. ఈశ్వరప్ప. వివిధ గ్రామాల ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.





# 15వ రోజు డైలీ వేజ్ వర్కర్ యూనియన్ జేపీసీ నిరావధిక సమ్మె




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు మధిర ఎస్టి గర్ల్స్, ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు 15వ రోజు నిరవాదిక సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కె.పద్మ, భారతి,ఈ.శాంత, పి.మరియమ్మ, ఆర్. గోపాలరావు ఇతరులు పాల్గొన్నారు

# పిఎం సూర్యగ్రహ ముక్తి బిజిలి యోజన సోలార్ సిస్టం గురించి అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 26 )శుక్రవారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం నందు డిఎం రేడ్ కో శ్రీ రవీందర్ చౌహన్ ఆధ్వర్యంలో పిఎం సూర్యగ్రహ ముక్తి బిజిలి యోజన సోలార్ సిస్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎలక్ట్రిసిటీ ఏఈ మరియు వారి సిబ్బంది మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం మరియు సిబ్బంది, గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.







# మా గోడు పట్టించుకోండిమహాప్రభు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ 21 వార్డ్ లో ఉన్నటువంటి వీధులన్నీ దుర్భర పరిస్థితిలో ఉన్నాయని వాటిని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో అడ్డంగా పగలగొట్టి ఇష్టారాజ్యంగా వదలవేసిన కాంట్రాక్టర్లు దీని కారణంగా ప్రజలు రోజువారి పనులకు కనీసం నిత్యవసర వస్తువులను తెచ్చుకునే పరిస్థితిలో లేవని ప్రజల ప్రాణాలతోటి చెలగాటం ఆడుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టి పట్టనట్టు గా ఉన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ఆఫీసర్స్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మాగోడు పట్టించుకోవటం లేదని దీని కారణంగా మంచినీటి వసతి మరియు వీధిలైట్లు లేని పరిస్థితి ఏర్పడిందని చీకటి పడితే భయంకరమైన విష సర్పాలు దోమలు, పందులతోటి నరకయాతన పడుతున్నామని కనీసం ఇకనైనా మా గోడును అర్థం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా రాజకీయ నాయకులకు ముఖ్యంగా ప్రజల పట్ల మేమున్నామంటూ ఎర్రజెండా పట్టుకొని ఏదో సాధిస్తామని ఏదో చేస్తామని తెలియజేసే సోదరులకు మరియు మున్సిపాలిటీ ప్రభుత్వ సిబ్బందికి 21వ వార్డు గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది.



# చాకలి ఐలమ్మ 130 వ జయంతి

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మాదాబాద్ మండల కేంద్రం లో వీర నారితెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు అన్యాయం ఎక్కడ జరిగిన మనం కలసి కట్టుగా పోరాడాలని. మన హక్కులకై గర్జించాలని అన్నారు. ఆ మహనీయురాలికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో. రజక సంఘం అధ్యక్షులు సి. రాములు. మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్. మాదరి కురువ కృష్ణ. చంద్రశేఖర్. అనంతయ్య గుప్తా. నాగరాజు. రమేష్. శివయ్య. రాములు. ఈశ్వర్. చందు.ఎండీ బాబా తదితరులు పాల్గొనారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించిన. మంత్రి అడ్లూరి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 26 ప్రజా గొంతుక న్యూస్
జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీటి బావి సమీపంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి నివాళులు అర్పించిన. ఎస్సి ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రజక సోదరుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ పథకాల అమలులో రజక సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మనైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటివారుభూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదుఅటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ గారు నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదుఅటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చిందిహిందూ సమాజంలో రజకుల పాత్ర గొప్పది ఏ శుభకార్యం అయిన రజక సోదరి సోదరుల పాత్ర ప్రాధాన్యం అయినది ఈ కార్యక్రమంలో రజక కుల సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...



# గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రోసిడింగ్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26) శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించడంలో భాగంగా ప్రోసీడింగ్ అధికారులకు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. 2549 మంది ప్రోసిడింగ్ అధికారులకు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.గతంలో ఎన్నికలలో నిర్వహించిన అనుభవాల దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని ,ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు.ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు., 190 ఎంపీటీసీ 21 జడ్పిటిసి స్థానాలకు గాను 1052పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు.





# అశ్రిత గర్ల్స్ హోమ్‌లో తల్లిదండ్రుల సమావేశం,
## లైఫ్ స్కిల్ సెషన్ బతుకమ్మ సంబరాలు

చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే మా లక్ష్యం %-% ఎస్ఐ స్వర్ణ సుస్థిరమైన ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నాం %-% సాహాస్ ప్రతినిధులు హైదరాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా గొంతుక): దూద్‌బౌలీలోని అశ్రిత గర్ల్స్ హోమ్‌లో ఈరోజు తల్లిదండ్రుల సమావేశం, లైఫ్ స్కిల్ సెషన్,బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వర్ణ మేడమ్, శ్యామ్ సర్, స్థానిక మహిళా సభ సభ్యులు, సిటీ డెస్క్ ఫ్యూచర్ మేనేజర్ సమర్థ్ సర్, సాహాస్ ఎన్జీవో ప్రతినిధులు మౌనిక , సహస్ర పాల్గొన్నారు. లైఫ్ స్కిల్ సెషన్,మొదటిగా సమర్థ్ సర్ పిల్లలతో చర్చిస్తూ జేజే చట్టం 2015 గురించి వివరించారు. దాని నిబంధనల మధ్య తేడాలను, లక్ష్య నిర్ధారణ ప్రాముఖ్యతను చెప్పారు. అలాగే రాజ్యాంగం, దాని మూలక సూత్రాలు, నేతల పాత్ర, ప్రీఅంబుల్‌లోని ప్రతీ అంశం అర్థాన్ని సులభంగా వివరించారు. ఈ సెషన్‌లో పిల్లలు చురుకుగా స్పందించి ప్రశ్నలు అడిగారు.సుస్థిరమైన రుతుక్రమ శుభ్రతపై అవగాహనసాహాస్ ఎన్జీవో ప్రతినిధులు మౌనిక, సహస్ర మేడమ్స్ సానిటరీ ప్యాడ్స్, క్లాత్ ప్యాడ్స్, సిలికాన్ కప్స్ వాడుక, ప్రయోజనాలపై వివరణ ఇచ్చారు. తల్లిదండ్రులు, పిల్లలు ఈ సెషన్‌ను ఎంతో ఉపయోగకరంగా భావించారు. చాలామంది క్లాత్ ప్యాడ్స్ వాడటంపై ఆసక్తి చూపారు.తల్లిదండ్రుల సమావేశంతరువాత తల్లిదండ్రుల సమావేశం జరిగింది. తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని, విద్య ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఒక తల్లిదండ్రి పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో విద్యే ప్రధాన భూమిక వహిస్తుందని పేర్కొన్నారు. ప్రేరణాత్మక ప్రసంగం చేసిన ఎస్ఐ స్వర్ణస్వర్ణ మేడమ్ తన జీవిత ప్రయాణాన్ని పిల్లలతో పంచుకున్నారు. సింగిల్ పేరెంట్‌గా ఎదుర్కొన్న కష్టాలు, కఠోర శ్రమతో సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి చేరుకున్న తీరు వివరించారు. ఆమె కథ పిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని నింపింది.అశ్రిత హోమ్‌కు అండగా ఉన్న శ్యామ్‌శ్యామ్ సర్ అశ్రిత హోమ్‌కు తాను ఇస్తున్న సహకారాన్ని వివరించి, భవిష్యత్తులోనూ పిల్లలకు, సంస్థకు పూర్తి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఆతిథులను సన్మానించిన నిర్వాహకులుఅతిథులను షాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. విద్యార్థులు లైఫ్ స్కిల్ సెషన్‌లో నేర్చుకున్న విషయాలను పంచుకున్నారు. నజ్మా , శివమ్మ,తల్లిదండ్రులు, విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించారు.బతుకమ్మ పండుగ సంబరాలుచివరగా ప్రోగ్రాం మేనేజర్ పర్వతాలు అనిత ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అశ్రిత టీమ్, ఎస్ఐ, మహిళా సభ సభ్యులు, అతిథులు అందరూ కలిసి బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.





# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, %బీ+ూం% జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు శివరాములు, శంకర్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక( మెదక్ ప్రతి నిధి సెప్టెంబర్ 26) తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల హక్కుల కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలుశుక్రవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఎస్పీ మాట్లాడుతూ %-% చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన త్యాగాలు మనందరికీ ఆదర్శం. వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్ , ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగ నాయక్ , డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , ఆర్ఐ శైలేందర్ , ఎస్ఐలు నరేష్, మహిపాల్, భవానీ కుమార్ , జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలీ

మెదక్ జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు ఐపిఎస్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26 )శుక్రవారంరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, రాబోయే మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావం వల్ల వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.జిల్లా పోలీస్ శాఖ 24 గంటలు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని, స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, వైద్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించినట్టు ఎస్పీ గారు తెలిపారు. గ్రామాల్లో గస్తీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని, ఎప్పటికప్పుడు పరిస్థితులను ప్రజలకు తెలియజేస్తారని అన్నారు.ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు: 1. పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించరాదు. 2. పొలాల్లో వర్షం, ఉరుములు పడినప్పుడు చెట్ల కిందకు వెళ్లకూడదు. 3. విద్యుత్ స్థంబాలు, తడిసిన స్టార్టర్/ఫ్యూజ్ బాక్స్‌లను తాకరాదు. 4. చెరువులు, కుంటలు, వాగులు దగ్గరకు వెళ్లరాదు, పిల్లలను ఈతకు పంపరాదు. 5. వర్షపు నీరు నిల్వ ఉండే రహదారులపై వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలి. 6. డ్రైనేజి మ్యాన్ హోల్స్ తెరిచి ఉండే అవకాశం ఉంది, జాగ్రత్తగా ఉండాలి. 7. నీరు ప్రవహిస్తున్న బ్రిడ్జిల వద్ద వాహనాలతో దాటరాదు.అలాగే గొర్రెలు, పశువులు కాపాడే వారు వాగులు, వంకల వైపు వెళ్లరాదని, విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.




# కష్టపడి చదివితేనే ఇష్టమైనది సాధించగలం

ఆశ్రిత గర్ల్స్ హోమ్‌లో పేరెంట్స్ మీటింగ్ దూద్‌బౌలి, సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):ఆశ్రిత గర్ల్స్ హోమ్, దూద్‌బౌలిలో ఈ రోజు పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కమాటిపుర సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణి, స్థానిక సీనియర్ నాయకుడు శ్యాం సుందర్, కమ్యూనిటీ మహిళా సంఘాల నాయకులు, ఆశ్రిత ప్రోగ్రామ్ మేనేజర్ పర్వతాలు, పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణి మాట్లాడుతూ "పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు విద్యార్థినుల ఉన్నత విద్య కోసం సంపూర్ణ సహకారం అందించాలి. నేనూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయాను, సింగిల్ పేరెంట్ వద్ద పెరిగాను. అయినా కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చాను. కాబట్టి ప్రతి విద్యార్థిని కష్టపడి చదివితేనే తాను కోరుకున్న ఉద్యోగాన్ని సంపాదించగలదు" అని ప్రేరణాత్మకంగా సూచించారు.కార్యక్రమంలో ఆశ్రిత ప్రోగ్రామ్ మేనేజర్ పర్వతాలు, పర్సన్ ఇన్‌చార్జి శిరీష, సోషల్ మొబైలైజర్ అనిత, హోమ్ మేనేజర్ శ్రీజతో పాటు స్వాతి, శారద, నగ్మా, శివమ్మ తదితరులు పాల్గొన్నారు. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# చినుకు పడితే రాకపోకలు బంద్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం మూలుగుమడు నుండి ఇనగాలి గ్రామం వెళ్లే మార్గం మధ్యలో ఉన్న వాగు చిన్నపాటి వర్షానికి కూడా ఇది అలుగు పోస్తుంది. అదే పెద్ద వర్షం పడితే మనిషి లోతు నీళ్ళు వస్తాయి . దానివల్ల మూలుగుమడు నుండి గంపలగూడెం ఇనగాలి రాకపోకలు నిలిచిపోతాయి ఇది దశాబ్దాల నాటి సమస్య అయినా ఈ సమస్యను పట్టించుకునే వారే లేరు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ పెద్దలు కలగజేసుకుని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నందుకు 9000 వేలు సాయండీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని తిరుమల పూర్ గ్రామం బండి రామయ్య అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 9000 వేలు ఆర్థిక సాయంగా డీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మానవత్వ హృదయంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడు బండి రామయ్యకు వ్యవసాయ కోపరేటివ్ బ్యాంకులో సభ్యత్వం ఉండటం చేత తన తన కుమారుడు సాయి కుమార్ కు తక్షణ ఆర్థిక సాయంగా కుటుంబ ఖరుల నింత్తం కొరకు 9,000 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బక్కరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది,తదితరులు ఉన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న మైనార్టీ నాయకులు రుక్కుబాయ్...

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున మైనార్టీ నాయకులు ఎండి రుక్కు బాయి అమ్మవారిని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలని కోరుకున్న వ్యక్తిని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవ సమితి నిర్వాహణ కమిటీ అధ్యక్షులు రొట్టె శ్రీధర్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, ఒరగంటి శేఖర్, భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు..





# నిరుపేదకు నిత్యావసర సరుకులు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన నిరుపేద కొంతం గంగారం పశువుల కాపరిగా పనిచేస్తు జీవించేవారు అతని స్వంత ఇల్లుకూడ లేదు. దాంతో సంఘ భవనం దగ్గర చిన్న పాకలో జీవిస్తున్నారు గత కొన్ని రోజుల క్రితం తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్ రావా అతనికి కాళ్లు చచ్చుపడి పోయి చేతులు పనిచేయడానికి సహకరించక పోవడంతో వైద్యానికి మరియు రోజు వారి భోజనం సరుకుల కోసం దాతలకు విజ్ఞప్తి చెయ్యగా అతని పరిస్థితి తెలుసుకున్న రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ నిత్యావసర సరుకులు బియ్యం ,కూరగాయలు ,పప్పు నూనె తదితర నెలసరి సామాగ్రి అందజెయ్యగా ఎద్దండి ముత్యంపు రాజా రెడ్డి ,మాజీ సర్పంచ్ వాసరి రవి లు కొంత నగదు అందజేశారు మరింత మంది దాతలు ముందుకచ్చి ఈ అభాగ్యునికి సహాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కల్లెం శ్రీనివాస్ ,బొమ్మకంటి అనిల్ కుమార్ ,చింతకుంట సాయికుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారునికి మీకోసమేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లింగాపురంపాడు కు చెందిన షేక్ ముబీన్ తండ్రి ఎస్కే రఫీ అశ్రత్ ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సం"చదువుతున్నాడు.గత 6 సంవత్సరాలుగా షాట్ పుట్ ట్రాక్ %ం% ఫీల్డ్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి %ం% జాతీయ స్థాయి విభాగాల్లో 6 బంగారు పతకాలు మరియు మరెన్నో ప్రశంశలు పొందుతూండడం మన గ్రామానికి ఎంతో గర్వకారణంప్రస్తుతం, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు గానూ జాతీయ స్థాయి కాంపిటేషన్లో పాల్గొనాల్సి ఉండగా.., కుటుంబ నేపథ్యం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో.వార్కి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో మీకోసం మేమున్నాం టీం.నుండి ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 14,600/- రూపాయలను షేక్ పాజహాన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ షాట్ పుట్ క్రీడలో చర్ల మండల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టి విధంగా ముబీన్ తన ప్రతిభను చాటాడని, ఇదే విధమైన స్ఫూర్తితో ఇంకా మరెన్నో జాతీయ పోటీల్లో పాల్గొనడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించి ప్రపంచ స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.గతంలో పలుమార్లు విద్య, వైద్య సేవల్లో తనదైన దాతృత్వం చాటిన మన చర్ల పోలీస్ శాఖ వారు ఇప్పుడు కూడా స్పందించి ఈ క్రీడాకారునికి కూడా సహకరించడం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని తెలుపుతూ ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆలం రాజు వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్,గూనూరి రమణ,దొడ్డి సూరిబాబు,రామ్మోహన్, గాదెరాజు ప్రసాద్,సొల్లంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం రోజున రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ మండలం తాసిల్దార్ నాగార్జున, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దావసంత, అల్లీపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్, విద్యుత్ శాఖ అల్లీపూర్ లైన్ ఇన్స్పెక్టర్ జి అర్జున్ అతిథులు విచ్చేసి వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ఐలమ్మ గొప్పతనాన్ని స్మరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం ఏ ముఖీద్, మాజీ ఎంపీటీసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ గ్రామ నాయకులు చిలుముల గంగారం, సుతారి తిరుపతిరెడ్డి, రత్నాకర్ రావు, రాజగోపాల్, అనుమల్ల రాజ్ కుమార్ రజక సంఘ సభ్యులు రజక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా

## నివాళులర్పించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

.టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి గద్వాల జిల్లా బలిగెరా గ్రామానికి చెందిన కొమ్ముల ప్రవీణ్ రాజ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక )తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ,తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ గారి 130వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించినతెలంగాణరాజ్యాధికారపార్టీఅధ్యక్షులు ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్,ఈ సందర్భంగా మల్లన్న తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ గారు ప్రదర్శించిన తెగువ, పోరుపం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయి. అని, తెలంగాణ మట్టిలోనే పోరాటత త్వముందని చెప్పడానికి ఐలమ్మ గారి జీవితమే నిదర్శనం అని అన్నారువీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారుఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ ,టి ఆర్పీ రాష్ట్ర నాయకులు బొడ్డపల్లి చంద్రశేఖర్ ,శ్రీ సింగారం రవీందర్ ,శ్రీ కొట్ల వాసుదేవ్,శ్రీ రమేష్ యాదవ్ ,శ్రీ కృష్ణ పటేల్ ,శ్రీ నర్సింగ్ ముదిరాజ్ . పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 26 :మెదక్ జిల్లా శివంపేట మండలం, పెద్దగొట్టుముక్కల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రజక సంఘం సభ్యులు, మరియు పెద్దగొట్టుముక్కల గ్రామస్తులు. చాకలి ఐలమ్మ విగ్రహ దాత గోలిపల్లి సులోచన ధర్మారెడ్డి, ఈ కార్యక్రమంలో బోయిని నాగరాజు యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# ఘనముగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 25 మల్యాల మండల కేంద్రంలో మల్యాల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఐ నీలం రవి ,మండల ప్రజా ప్రతినిధులు మిట్టపల్లి సుదర్శన్, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, సంత ప్రకాశ్రెడ్డి,రామలింగారెడ్డి, వీరభతిని పృథ్వీరాజ్,బండి రవి మల్యాల రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 26చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్రం సాధించు కున్నామని ఎమ్మెల్సీ డా చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని రామ చంద్ర పురంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మను మహిళ ఉక్కు మహిళ అంటూ కొనియాడారు ఆమె ఆశయాలకు అనుగుణంగా 11 యేండ్లుగా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి బిజెపి నాయకులు ఇద్ద రాజు రజక సంఘం అధ్యక్షులు నర్సింలు ప్రభు సాయికిరణ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మకు జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 26, భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడిన తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, రామచంద్రపురం సండే మార్కెట్ లో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ పూలమాలవేసి నివాళులు అర్పించారు , వారితోపాటు ఏ నరసింహ,ఏ ప్రభు, సి సాయి,కే శ్రీనివాస్, సి హెచ్ బిక్షపతి ,మల్లేశ్వరి,పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27సెప్టెంబర్2025



## జాలపల్లి గ్రామ అభివృద్దే నా లక్ష్యం: "తాజా మాజీ ం సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్"

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ) సెప్టెంబర్:26:: దూల్మిట్ట న్యూస్:: దూల్మిట్ట మండల పరిధిలోని జాలపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ఆ గ్రామ అభివృద్దే ధ్యేయంగా, ప్రజల క్షేమం కోసం నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ అభివృద్ధి కోసం సొంత ఖర్చులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ "చొప్పరి వరలక్ష్మి సాగర్." గతంలో సర్పంచ్ గా ఎన్నో అభివృద్ధి పనులు చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ పిలిస్తే పలికె నాయకుడిగా ప్రజల్లో మెలుగుతున్నారు. విషయంలోకి వెళితే ప్రస్తుత ప్రజా పాలనలో, జాలపల్లి గ్రామంలో గత కొద్ది నెలలుగా చెత్త సేకరణ చేయకుండా ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయి ఉండడంతో గ్రామ ప్రజలందరికి అనారోగ్య పరంగా విషపూరితజ్వరాలు వచ్చే అవకాశం ఎంతైనా ఉందని వరలక్ష్మి సాగర్ గ్రహించి, శుక్రవారం నాడు వారు గ్రామంలో ఉన్న చెత్తను తొలగించి డంపింగ్ యార్డ్ లో చెరవేసేందుకుగాను, ట్రాక్టర్ డీజిల్ ఖర్చుల నిమిత్తం 3 వేల రూపాయలను జాలపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో గ్రామం సస్యశ్యామలంగా ఉందంటూ, అభివృద్ధి దృష్ట్యా ఎప్పుడు ఎటువంటి లోపాలు జరగలేదని, గ్రామ అభివృదే మా ద్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. కానీ ఇప్పుడు ప్రస్తుత ప్రజాపాలనలో కనీసం ప్రజలు నివసించే గ్రామాలు అభివృద్ధి పదంలో లేకపోవడం ఎంతవరకు సరైనదోనని ప్రజలందరు గ్రహించాలన్నారు. మరియు అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదంటూ అధికారంలో ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధిలో మాత్రం ఎప్పుడూ ముందంజలోనే ఉంటానని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## వనదుర్గ భవాని అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు

ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 26) ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అవసకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడి లోనే ఉందని ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎండోమెంట్ రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా నేరెడ్‌మెట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గంలోని నేరెడ్‌మెట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో (పి. హెచ్. సి) బతుకమ్మ పండుగను వైద్యశాఖ మహిళా సిబ్బంది అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను స్థానిక సిబ్బంది రంగు రంగుల పూలతో అలంకరించి, సంప్రదాయ గీతాలతో ఆడిపాడుతూ ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా మాజీ డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ అధికారి శోభరాజ్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మను ఆరాధించి, సిబ్బందితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ బతుకమ్మ సంబరాలను మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుష్మ, డాక్టర్ మాధురి, డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సి. హెచ్. ఓ. రాము, హెడ్ నర్స్ ట్రెస్సా, పి. హెచ్. ఎన్. జానకమ్మ, హెల్త్ సూపర్వైజర్లు నిర్మల, కేజియా, ఎ. ఎన్. ఎం. లు వి. మంగ, పవిత్ర, స్వప్న, ప్రేమలత, శ్రీదేవి, చంద్రకళ, నూకేశ్వరి, లక్ష్మి, సుగుణ, వైదూర్య, నర్సింగ్ ఆఫీసర్లు రేణుక, కవిత, స్వాతి, ఫార్మసిస్ట్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ అపర్ణ, అకౌంటెంట్ మేఘన, ఎన్‌హెచ్ఎం సిబ్బంది, ఆశా వర్కర్లు హేమలత, సరిత, లక్ష్మి, అటెండర్ భూలక్ష్మి, యూపీహెచ్‌సీ వినాయకనగర్ సిబ్బంది తదితరులు పాల్గొని వేడుకను సందడిగా మార్చారు.

## "చలో మానుకోట జయప్రదం చేయండి జాటోత్ భాస్కర్ నాయక్ లంబాడా ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు"

ఉమ్మడి ఖమ్మం జిల్లా/ప్రజా గొంతుక న్యూస్: ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం రాములు తండాలో బానోతు చంద్రం నాయక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లంబాడ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు



జాటో భాస్కర్ నాయక్ ఖమ్మం జిల్లా లంబడ జేఏసీ నాయకులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల పైన జరుగుతున్న కుట్రలను ఛేదిస్తూ అసత్య ప్రచారాలను నిరసిస్తూ లంబాడ శాంతి ర్యాలీ చలో మానుకోట ఈనెల 28వ తారీఖు నాడు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రాములు తండాలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ లంబాడీలు అడ్డదారిన దొడ్డిదారిన వచ్చారని మా సాటి మిత్రులు ఆదివాసి సోదరులు మాట్లాడుతున్న మాటలు ఏ మాత్రం సత్యం కాదని అసత్యాన్ని ప్రచారం చేస్తూ వారిని వారే మోసం చేసుకుంటున్నారు ఇది గమనించాలి లంబాడీలు వారి కష్టాన్ని నమ్ముకుని వ్యవసాయమే జీవన ఆధారంగా చేసుకుంటూ ఎంత కష్టాన్నయినా భరిస్తూ బిడ్డల్ని ఉన్నత చదువులు చదివించుకుంటూ తద్వారా విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను ఉపయోగించుకుంటున్నారు తప్ప వేరే ఒకరి కష్టాన్ని కొల్లగొట్టే పద్ధతి మా జాతికి లేదని స్పష్టం చేశారు 1976 లో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడితే అంతకుముందు దాదాపుగా 26 ఏళ్ల రిజర్వేషన్ను వారొక్కరే అనుభవించి మల్ల తప్పుడు ప్రచారం చేస్తూ కోర్టులకు ఎక్కుతూ రాజకీయ నిరుద్యోగులు సృష్టిస్తున్న సత్య దూరమైన ప్రకటనలను వల్లిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప మరొకటి కాదన్నారు మా ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా మేము చేస్తున్న ఆత్మగౌరవ పోరాటానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు మద్దతును ఇవ్వాలని వారు కోరారు మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మానుకోట గడ్డమీద లంబాడి బిడ్డల ఆత్మగౌరవ శాంతి ర్యాలీనీ జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా లంబాడి తండాలు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సక్రాం నాయక్ బోడ తౌర్య నాయక్ రాందాస్ నాయక్ బానోతు తౌరియా నాయక్ బోడా హట్యా నాయక్ చందు నాయక్ స్వామి నాయక్, బాబురావు నాయక్ బోడ హుస్సేన్ నాయక్ భానోత్ బిక్షం ధన సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు




## సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి

రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక) గద్వాల కలెక్టరేట్ లో టీ జీ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాల స్వామి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని సి పి ఎస్ ఉద్యోగుల కు సి పి ఎస్ సమస్యలపై అవగాహనను కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ రిటైర్డ్ సి పి ఎస్ ఉద్యోగులకు కొందరికి కేవలం 420 పెన్షన్ రావడం బాధ కరం అన్నారు. చనిపోయిన సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాలు చాలా రోడ్డున పడ్డాయని అన్నారు. గత ప్రభుత్వాలు సి పి ఎస్ ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని , కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎజెండాలో సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరు ద్దరాస్తామని చెప్పారని, దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే సి పి ఎస్ రద్దు అయిందని అన్నారు. కలెక్టరేట్ లోని సి పి ఎస్ ఉద్యోగుల ప్రాన్ సమస్యలు అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సందీప్ పులి జ్వాల, గద్వాల జిల్లా నాయకులు పచ్చిపాల సుదర్శన్, లక్ష్మీ ,కర్ణకర్ , అజిత్, వేణు గోపాల్, సురేందర్, రిషిరాజ్ , వీరేశ్, సత్యానంద్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ :(ప్రజా గొంటుక న్యూస్) శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు భాగంగా మహాలక్ష్మి అవతారంలో అమ్మవారికి కుంకుమార్చన అనంతరంబ్ తిరందాసు వెంకటేష్ జ్యోత్స్న మరియు కుటుంబ సభ్యులు వారి సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోశిక వినయ్ కుమార్, దేవస్థానం అధ్యక్షులు గోశిక నర్సింహా, ప్రధాన కార్యదర్శి గోశిక భావనరుషి, గోలి శ్రీనివాస్, గోశిక భాస్కర్, బడుగు జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు..

## వీర వనిత చాకలి ఐలమ్మ కు కార్పొరేటర్ పుష్ప ఘన నివాళి,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 26,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెలువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి నేడు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బలవిహార్ పార్క్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించిన రామచంద్రాపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము అని తెలిపిన కార్పొరేటర్ .వారితో రజక సంఘం అధ్యక్షులు చాకలి నర్సింహ,ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,గారెళ్ల శ్రీశైలం,నవీన్ గౌడ్,సామ్రాట్,మల్లేష్,హన్మంతు,రమేష్,ప్రభు,రజక సంఘం నాయకులు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కొమ్మగాని కలమ్మ అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయినందున హాస్పిటల్ నిమిత్తం ఖర్చులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి 2 లక్షల 70 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ ఈతప రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి, రాచమల్లశంకరయ్య, ఇంజమూరి రమేష్ ,పోలేపల్లి నరసింహ, రాగిరు మల్లేష్ గౌడ్, కొమ్మ గానిఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## స్వస్తినారి స్వశక్తి పరివార్ అభయాన్ లో భాగంగా ఉచిత దంతా వైద్యశిబిరం

వెంకటాపురం సెప్టెంబర్ (26) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ జాతీయ స్థాయి కార్యక్రమంలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దంత వైద్య నిపుణులు డాక్టర్ సుజిత్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ శిబిరంలో మాతశిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్, పీహెచ్ఎన్ ఏకలక్ష్మి, హెచ్ఐఓ కుప్పీలి కోటిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్తీక్ రెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అదేవిధంగా ఉర్సును పురస్కరించుకొని హజరత్ సయిద్ కమల్ షావలి ఆర్ఎచ్ దర్గాను కూడా సందర్శించడం జరిగినది. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ :-... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మని కొనియాడారు..

# బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మెగాటీచర్స్‌మీటింగ్‌విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకులు సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగిన ఈ మెగా సమావేశాన్ని బోనకల్ మండలంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోనకల్ మండల ఎస్సై పొదిలి వెంకన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మరియు ఏఏపిసి చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క విద్యారంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వారు అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటుతో ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలకు రిపేర్లకు అందించిన నిధులు గురించి తరగతి గదులలో సీసీ కెమెరాలను అమర్చడం దానిని పర్యవేక్షించడం కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి తద్వారా కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని తెలిపారు. అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు సిబ్బందికి అమలులోకి తెచ్చిన ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయడం వలన హాజరు శాతం పెరిగిందని పీడబ్ల్యూ /ఖాన్ అకాడమి లతో దచేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఐఐటి జేఈఈ/ ఎప్ సెట్ /నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ఇంటర్ బోర్డు అందిస్తున్న ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ విధమైన పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది అని అన్నారు. బోనకల్ మండల ఎస్సై పొదిల వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు దూరం చేయొద్దని వారి ప్రవర్తనను గమనించమని చక్కగా చదువుకోవడానికి అవసరమైన పరిస్థితులను తల్లిదండ్రులు ఇంటి వద్ద కల్పించాలని సూచించారు ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాశాల సిబ్బంది విద్యార్థులకు కోసం శ్రమిస్తున్నారు తల్లిదండ్రులు వారికి సహకారం అందించి తోడ్పడాలని సూచించారు ప్రతిరోజు కొంత సమయం తమ పిల్లల కోసం కేటాయించాలని కోరారు. బోనకల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని వారికి ఒత్తిడి ఎదురైతే సంప్రదించాల్సిన టెలిమానస్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏఏ పీసీ చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ మాట్లాడుతూ తను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని అని తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని తెలుసుకోవాలని అన్నారు. మన బోనకల్ కళాశాలకు ఏ ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మేటి ర్యాంకులు వచ్చాయని అడ్మిషన్స్ పెంచడం ద్వారా కళాశాల బలోపేతం అవుతుందని తల్లిదండ్రులకు వివరించారు ఈ కళాశాలలో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చూడాలని సాయంత్ర సమయంలో ఏ విధంగా వారితో మాట్లాడాలో వారు చదువును ఏ విధంగా గమనించాలో సూచనలు చేశారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు మొదటి సంవత్సరంలో ఎలా ఉన్నారు తర్వాత ప్రిన్సిపల్ అధ్యాపకులు సూచనల ద్వారా మంచి మార్పులు మరియు విద్యార్థులకు ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చారని మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా పిల్లలకు ఎలాంటి హోంవర్కు ఇస్తున్నారు తల్లిదండ్రులకు తెలిసే విధంగా చేయమని సలహాలు సూచనలు ఇచ్చారు. పిల్లల పట్ల కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పడుతున్న శ్రమను, శ్రద్ధను తల్లిదండ్రులు కొనియాడారు. పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో బతకమ్మ సంబరాలను ఆటపాటలతో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్ పి.లక్ష్మీకాంతం డి. పద్మావతి వి.రామకృష్ణ యం. రమేష్ యస్. రాజేంద్ర జి. ప్రియ కుమార్ రెడ్డ ఏ యూఎం కృష్ణ కె. శాంతి ప్రియ యు డి సీ మదర్ జస్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.








# పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు. మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్నింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారుపత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే కప్పాస్ కిసాన్ %ఖుఙూ% ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి %ంశ్రీశే ఎశీశీఎఱఅస్త్ర% చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు..అండగాఉండాలని వినతిపత్రం పాశంనర్సింహారావు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో.. మత్స్యకారుల సమస్యలపై.. వినతి పత్రాన్ని అందజేసిన పాశం నరసింహారావు మత్స్యకారులకు అండగా ఉంటాం.. మత్స్యకారుల డిపార్ట్మెంట్ పూర్ణిమ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రావిరాల గ్రామానికి చెందిన... పాశం నరసింహరావుకి.. మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుసాయికుమార్ ఆధ్వర్యంలో..తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా.. బాధ్యతలు తీసుకున్న పాశం నరసింహారావు సందర్భంగా.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో... మత్స్యకారుల సమస్యలపై.. పాశం నరసింహారావు మత్స్యకారుల డిపార్ట్మెంట్ పూర్ణిమకి, వినతి పత్రం అందజేస్తూ.. పాశం నరసింహారావు మాట్లాడుతూ... మత్స్యకారులకు సంబంధించి మాట్లాడుతూ.. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి అవకాశాలు వచ్చిన తెలియజేయాలని కోరారు మత్స్యకారుల ఆఫీసర్ పూర్ణిమ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇలాంటి విషయం పైన అయినా సరే.. మాకు తెలిసిన వెంటనే. మత్స్యకారులకు వలలు కావచ్చు. గంగపుత్రులకు ఎలాంటివి వచ్చిన కూడా మీకు తెలియజేస్తామని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మత్స్యకారుల ఆఫీసర్ పూర్ణిమ తెలియజేశారు నూతనంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ బాధ్యతలు చేపట్టిన పాశం నరసింహ రావు కి ఘనంగా.. సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది









# నూతనకల్ పీహెచ్సీ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ బ్యూరో :- నూతనకల్ పీహెచ్సీ ప్రాంగణంలో తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల మేళవింపు, సిబ్బంది, గ్రామ మహిళల ఉత్సాహభరితంగా పాటలు పాడుతూ, నాట్యం చేసిన ఘన వాతావరణం సృష్టించింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. అశ్విత మాట్లాడుతూ, “బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ఈ పండుగను సుందరంగా, ఆరోగ్యపూర్వకంగా జరుపుకోవాలి” అని అన్నారు. హెల్త్ సూపర్వైజర్ జి. చిన్ని మాట్లాడుతూ, “ప్రకృతి అందాలను, పూల సుగంధాన్ని గుర్తు చేసుకునే బతుకమ్మ పండుగ మహిళలకు ఉత్సాహాన్ని నింపుతుంది. అందరూ కలసి సంప్రదాయాన్ని కాపాడుకోవాలి” అని తెలిపారు. పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు వేడుకలో భాగస్వాములు అయ్యారు. బతుకమ్మ పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉల్లాసభరితంగా సాగింది.

# బతుకమ్మ, దసరా పండుగలపై సమీక్షా సమావేశం నిర్వహించిన... ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలైన సద్దుల బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓ లు మరియు ఎంపీవో లతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..సోమవారం సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా నియోజకవర్గంలో పండగ ఘనంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగిందని అలాగే త్రాగు నీరు, విద్యుత్, పారిశుద్యం మరియు భద్రత వంటి సౌకర్యాలు అధికారులందరూ సమన్వయంతో కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీడీఓ లు, ఎంపీవో లు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

-తహసిల్దార్ వీరాభాయ్‌చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్)బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని చౌటుప్పల్ తహసిల్దార్ వీరాభాయ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని. మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రాదరణతో , పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. చెడు పై విజయం సాధించిన పండుగ విజయదశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ లు సిలివేరు శ్రీనివాస్, లింగారెడ్డి, అధ్యాపకులు బాలకృష్ణ, రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి, భాగ్యలక్ష్మి, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, బొడ్డుపల్లి రాజు, రాణి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27సెప్టెంబర్2025



## జోగన్ పల్లి గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1940లలో తెలంగాణ ప్రజలు దోపిడీకి గురవుతుండగా, పెద్దల అన్యాయానికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు ఆయుధం పట్టారు.ఆ కాలంలో ఒక మహిళ గళమెత్తడం అనేది విప్లవమే. అటువంటి కాలంలో ఐలమ్మ జమీందార్లకు, దొరల దమనానికి ఎదురు నిలబడి, 'మన భూమి మనదే' అన్న నినాదాన్ని బలంగా వినిపించారు.ఆమె కేవలం ఒక రైతు కూలి మహిళ మాత్రమే కాదు, అణగారిన వర్గాల గళం,సమానత్వం కోసం పోరాడిన విప్లవ నాయకురాలు అన్యాయాన్ని తట్టుకోలేని ఆవేశం, బలహీనులకు అండగా నిలిచే ధైర్యం ఐలమ్మని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలబెట్టాయి.మనమందరం ఈ జయంతిని జరుపుకోవడం అంటే కేవలం ఐలమ్మ జ్ఞాపకార్థం కాదనీ,ఆమె చూపిన ధైర్యం, సమానత్వం కోసం చేసిన పోరాటం, మహిళా శక్తి విలువను మన జీవితాల్లో అవలంబించడం అవసరం.అన్యాయానికి ఎదురొడ్డి నిలబడాలి.బలహీనుల కోసం గళమెత్తాలి.సమాజంలో సమానత్వం,న్యాయం నెలకొల్పాలి. చాకలి ఐలమ్మ తెలంగాణ గర్వకారణం. ఆమె పోరాట స్ఫూర్తి మనకు స్ఫూర్తిదాయకం. ఆమె జయంతి సందర్భంగా మనమందరం "సమాన హక్కుల కోసం పోరాటం ఎప్పటికీ కొనసాగాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,రజక సంఘ సభ్యులు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరెడ్ మెట్ పీఎచ్‌సీ లో బతుకమ్మ ఉత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మల్కాజిగిరి నేరెడ్ మెట్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బతుకమ్మ పండుగను వైద్యశాఖ సిబ్బంది, ఆశావర్కర్లు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వినాయక్ నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎమ్ వి. మంగ, ఆశావర్కర్ల సరిత, ఝాన్సీ, స్వరూప,జ్యోతి,యాకలక్ష్మి లతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగను ఆనందంగా జరిపారు.

## గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మను అలంకరించి బతుకమ్మ ఆటపాటలాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే యస్ డి రాజు ,శ్రీదేవి, నినావత్ లాల్ ,రాఘవేంద్ర ,ఆయేషా, జయరాజ్ ,భరత్ ,మహేష్, సుప్రజ, మణెమ్మ, గోపాల్ ,మోహన్, నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

వలిగొండ ప్రజా గొంతుక వీర నారి చాకలి ఐలమ్మ 130.వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో వీరనారి సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి... జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద గేట్ బస్టాండు దగ్గర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ డిసిసి అధ్యక్షులు భీమ్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు రజక సంఘం నాయకులతో కలిసి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ తన జాతి జనుల కొరకు అహర్నిశలు కృషి చేసిందని అన్నారు.సబ్బండ వర్గాలకు దీక్ష్ షిగా నిలిచి దొరల గడిలను తరిమికొట్టి కారం పొడి,రోకలి బండలతో దొరలపైన విరుచుకుపడి తన యొక్క ఔధర్యాన్ని చాటుకున్నదని కొనియాడారు. ఇంతటి గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కులకచర్ల మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్మించడానికి వివిధ సంఘాల నాయకులతో భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,మండల పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఆనందం,తమ్మలి రామచంద్రయ్య,జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్, మండల రజక సంఘం అధ్యక్షులు రాములు,ఉపాధ్యాయులు శ్రీనివాస్,భీమయ్య,రాజు,బాల్రాజ్,భీమయ్య,లాలు,వెంకటయ్య,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.



## చలో భద్రాచలం ఆదివాసి ధర్మ యుద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిఈనెల 28 న భద్రాచలంలో ఆదివాసి ధర్మా యుద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని ఎర్రప్ప గుంపు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.చట్టబద్ధం లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని.ఆదివాసి ఆస్తిత్వం కోసం చేపట్టే కార్యక్రమం కనుక ప్రతి ఒక్కరూ జాతి ఆస్తిత్వం కోసం హాజరుకావాలని పిలుపునిచ్చారు.సంఘబేదాప్రాయాలు లేకుండా పచ్చ జెండా పట్టుకుని ఆదివాసీలు అందరూ స్వచ్ఛందంగా హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ ధర్మ యుద్ధ ర్యాలీ ఉదయం 11 గంటల నుండి బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభం అవుతుందని మార్కెట్ యార్డ్ గ్రౌండ్ లో సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ప్రజా గొంతుక రిపోర్టర్ గడ్డం వెంకటేష్ కొరసా శివ,దుబ్బ నరసింహారావు,కురసా అశోక్,కోడిమే బంగారయ్య కొరసా ప్రశాంత్,కురం చందర్రావు,కొండ్రు రాంబాబు,కొరసా ప్రశాంత్, యుకే రాజులు,ఓకే జస్వంత్ మీడియం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న దాతలను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి స్థానిక హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారు వద్ద స్థానిక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా లో అమ్మవారి వద్ద ఘనంగా పూజలు జరిపి అనంతరము అన్న ప్రసాదము పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వచ్చి అమ్మవారి వద్ద ఘనంగా పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో ఇంత పెద్దగా అమ్మవారు ఉత్సవాలు చేయడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు.అలాగే అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న అన్నారు అలాగే అన్నదాతలను కాంశెట్టి భాస్కర్ శైలజ దంపతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్బు రాజు గౌడ్ నరసింహ గౌడ్ మగదాల రమేష్ కాసోజు గోవర్ధన చారి భీమిలి మోహన్ రెడ్డి గుర్రం వెంకటేశం హనుమాన్ యూత్ అధ్యక్షులు కడప అమర్ కాసోజు మధు శ్యామల సత్యనారాయణ ఉడుత శ్రీశైలం శ్రీకాంత్ సోను నాయక్ వరుసు రాజు లింగాచారి ఎల్లయ్య సప్పిడి శ్రీనివాస్ రెడ్డి పాపిరెడ్డి మరియు విగ్రహ దాతలు కాసోజు హరిత శివ కుమార్ చారి మహిళా భక్తులు మేఘన ఇందిరా మంగ వాణి నవ్య హరిత పబ్బు ధనమ్మ లిల్లీ తదితరులు పాల్గొన్నారు

## యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేసిన సుద్దాల అశోక్ తేజ




చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చౌటుప్పల్ గ్రామానికి చెందిన పద్మశాలి వంశానికి చెందిన తిరందాస్ ధనుంజయ తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి తెలంగాణ బాపూజీగా గుర్తింపు తెచ్చుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీపై బడుగు విజయ్ కుమార్ దర్శకత్వంలో చిరందాసు ధనుంజయ నిర్మించిన యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను ప్రఖ్యాత గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 27 కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ రచయిత మసన చెన్నప్ప తో కలిసి అశోక్ తేజ యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న అశోక్ తేజ బాపూజీ జీవన ప్రవాహాన్ని ఎంతో భావోద్వేగంగా చిత్రీకరించిన దర్శక నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్న సుద్దాల అశోక్ తేజ తెలంగాణ ధ్వజస్తంభాలను భావితరాలు గుర్తుంచుకునేలా యూనిటీ ఉందన్నారు. ప్రేక్షకులంతా ఉచితంగా యూట్యూబ్ లో తప్పకుండా చూడాలని అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు. ఈ చిత్రంలో మాస్టర్ భాను, మైమ్ మధు కీలక పాత్రల్లో నటించారు.ఈ రోజు నుండి యూ టూబ్ ద్వారా ఉచితముగా ప్రజలు వీక్షించు టకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం



కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ....చాకలి ఐలమ్మ పోరాటం కేవలం వ్యక్తిగత పోరాటం కాదని, అది నిజాం పాలన, దొరల పెత్తనంపై తెలంగాణ సమాజం చేసిన సబ్బండ వర్గాల తిరుగుబాటుకు ప్రతీక అని చాకలి యాదయ్య కొనియాడారు.?తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మహేశ్వరంలో లో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ... ఐలమ్మ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను, అందులో ఐలమ్మ వంటి వీరవనితల పాత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కుల సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె. పురం డివిజన్ లో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి.



(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:)తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆర్.కె. పురం డివిజన్‌లోని బాబు జగ్జీవన్ రావ్ ( బి జె ఆర్) భవన్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరువలేనిది,చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ వేడుకల్లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూన్న గణేష్ నేత,చిలుక ఉపేందర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,బొడ్డుపల్లి మహేందర్,జ్ఞానేశ్వర్ యాదవ్,పగడాల శ్రీశైలం,రామకృష్ణ గౌడ్,బొడ్డుపల్లి నగేష్,అంజి,దల్లి,నర్సింహ చారి,కిట్టు,అనీల్ సహా రాష్ట్ర నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చాకలిఐలమ్మ 130 వ జయంతి

**-జిల్లా టి వి వి యు యం.జి.నరసింహులు కోఆర్డినేటర్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):**

చాకలి ఐలమ్మ జననము 1895 సెప్టెంబర్ 26 నుండి 26 సెప్టెంబర్ 2025 వరకు 130వ జయంతి గురించి జిల్లా కోఆర్డినేటర్ నరసింహులు మాట్లాడుతూ.. ఈ భూమినాది%ొ% పండించిన పంట నాది%ొ% తీసుకెళ్లడానికి దొరెవ్వడు%ొ%నా ప్రాణం పోయాకే ఈపంట, భూమి దక్కించుకోగలరు" అంటూ మాటల్ని తూటాలుగా మల్చి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన వీరనారి చిట్యాల ఐలమ్మ. తెలంగా ణ రైతాంగ సాయుధ పోరాటంలో మడమతిప్పని పోరాట యోధు రాలు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో పేద కుటుంబంలో ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న జన్మించింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. రజక కులవృత్తినే జీవనాధారంగా చేసుకుని బతికేది. 1940–44 కాలంలో విసునూర్ దేశ్‌ముఖ్, రజాకార్ల అరాచకాలు పెట్రేగిపోయాయి. అణచివేతకు గురవుతున్న కులాలవారు దొరా అని పిలువకపోతే అగ్రకులాల్లో ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాల్లో బయటకు వచ్చేది. తమను దొరా అని పిలువని స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయిం చేవారు.ఇలాంటి దారుణ పరిస్థితు లపై ఐలమ్మ ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో నలభై ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుని అందులో నాలుగెకరాలు సాగుచేసింది. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. ఆ కాలంలోనే జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది.ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుం బంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులు డకపోవడంతో అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై మోపిన కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని కూడా ఇరికించారు. అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది. అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్ పట్వారిని పిలిపించుకొని, ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. దీంతో గుండాలకు ఎదురు తిరిగిన ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టలు కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరి లాంటి కమ్యూనిస్టు నాయకులు ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు.తీవ్ర ఆగ్రహం చెందిన దేశ్‌ముఖ్ తన మనుషులను పంపి ఐలమ్మ ఇంటిని కూడా తగులబె ట్టించాడు. వారు ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమ నర్సమ్మపై లైంగికదాడికి పాల్పడ్డారు. దీంతో ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలే దు.'ఈ దొరగాడు ఇంతకంటే నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకుంది. 'దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూని గూండాలను తరిమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని, అలాగే తొంభై ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. ఆ తర్వాత సాయుధ పోరాటం విజయవంతమై పది లక్షల ఎకరాల భూపంపకం కూడా జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సీపీఐ(ఎం) నిర్మించింది. ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి. ఆమె జీవితాన్ని, చరిత్రను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలి ఆయన అన్నారు.




## గద్వాల జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటేనే బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ సూచించింది కావున అన్ని మండల కేంద్రాలలో వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయని, చెరువులు, మత్తల్లు దుంకుతున్నాయి. ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. –రైతన్నలు స్తంభాలను,కరెంట్ తీగలను, మరియు ట్రాన్స్ఫార్మర్లను తాకవద్దు.... –డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్ మరియు డ్రైనేజీలను గమనించండి... –ఉదృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళకండి.... –ముఖ్యంగా కూలిపోయి స్థితిలో ఉన్న పాత ఇంట్లో మరియు పాత గోడల పక్కన ఉండకండి.... –వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం కానీ కూర్చోవడం కానీ చేయవద్దు పిడుగు పడే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు గమనించగలరు.... –చిన్నపిల్లల్ని వర్షం పడుతున్నపుడు ఆరు బయట ఆడుకోవడానికి పంపించొద్దు.. ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కొత్త నియమాలు

వైద్యుల నైతికత, ప్రజారోగ్య రక్షణకు చారిత్రాత్మక ముందడుగు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :– రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కొత్త నియమాలు ప్రజారోగ్య పరిరక్షణలో చారిత్రాత్మక ముందడుగు అని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రాజీవ్ తెలిపారు. నియమాల ప్రకారం, వృత్తి దుర్వినియోగం, నైతిక ఉల్లంఘనలు, అర్హతలేని వ్యక్తులకు సహకారం, తప్పుడు అర్హతలను చూపించడం వంటి చర్యలపై కఠినమైన శిక్షలు విధించబడతాయి అని డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు. అర్హతలేని వ్యక్తులను ప్రోత్సహించడం, వారు చేసే చికిత్సకు సహకరించడం కమిషన్ల ద్వారా ప్రోత్సహించడం సమాజానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు. అందుకే, వైద్యులు కేవలం కౌన్సిల్ వద్ద నమోదు చేసిన అర్హతలను మాత్రమే ప్రదర్శించాలి. ప్రతి డాక్టర్ తమ రిజిస్ట్రేషన్ నంబర్‌ను స్పష్టంగా ప్రదర్శించాలి, తద్వారా రోగులు ఆ డాక్టర్ అర్హతలను మెడికల్ కౌన్సిల్ వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోవచ్చు.ఈ చర్యలతో వైద్య వృత్తి గౌరవం నిలుపబడే దాంట్లో, రోగులకు నాణ్యమైన, సురక్షితమైన వైద్యం అందించడం సులభం అవుతుంది. కొంతమంది డాక్టర్లు వారి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సంబంధిత హాస్పిటల్ లో ప్రాక్టీస్ చేయనప్పటికీ, ఆసుపత్రి పర్మిషన్ కోసం అందిస్తున్నారని ఉన్న ఆరోపణల నేపథ్యంలో, సర్టిఫికెట్‌ను డాక్టర్ నిజంగా పనిచేస్తున్న ఆసుపత్రికి మాత్రమే ఇవ్వాలని ఆయన కోరారు.



## పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26)పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలుమెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఎస్పీ మాట్లాడుతూ %–%బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని ఆయన తెలిపారు. పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, వారితో కలిసి పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని అన్నారు.తదనంతరం మహిళా పోలీస్ సిబ్బంది రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, సీఐ రేణుక రెడ్డి గారు, మెదక్ రూరల్ సీఐ ఎం. జర్జ్ , సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , ఆర్ఐ శ్రీ శైలేందర్ గారు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.








## చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 26 :మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామంలో చాకలి ఐలమ్మ గారి 130వ జయంతి ఉత్సవాలు రజక సంఘం తరుపున శివంపేట మండల రజక సంఘం అధ్యక్షులు చాకలి బిక్షపతి వారి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో బజరంగీ అంజి, తేజ, భాస్కర్ , అజయ్, రమేష్ ,సురేందర్ ,కుమార్, నాగరాజు, ప్రవీణ్, గ్రామా ప్రజలు పాల్గొన్నారు



## స్కందమాత దేవి అలంకారంలో దర్శనంఇచ్చినజోగులాంబఅమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన....

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్కందమాత దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన జోగులాంబ అమ్మవారికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు..ఐదవ రోజు స్కందమాత దేవి అలంకారంలో భక్తులకు జోగులాంబ అమ్మవారు.. దర్శనం ఇచ్చారు...వీరికి ఆలయం కమీటీ సభ్యులు, దేవాదాయశాఖ సిబ్బంది పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు... వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలూకా, పట్టణ,మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు..

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మీర్ పేట్ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించినటువంటి దుర్గాదేవి అమ్మవారిని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతు నవరాత్రులు శక్తి స్వరూపిణి అమ్మవారిని ఆరాధించే పవిత్ర సమయమని, అందులో భాగంగా గ్రామాలలో జరిగే ఈ విధమైన కార్యక్రమాల ద్వారా భక్తుల బాధ్యతను, భక్తి భావాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బిజెపి ప్రధాన కార్యదర్శి ధ్యాసాని తిరుపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్ యాదవ్, బీజేవైఎం నాయకులు మనీష్ ముదిరాజ్, పల్లె ఆనంద్, పల్లె దినేష్, నవీన్ గౌడ్, శివకుమార్, హనుమంత్, అవినాష్, బబ్లు గౌడ్, సురేష్ గౌడ్, హరి గౌడ్, పల్లె చింటూ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27సెప్టెంబర్2025



# దినచర్యలోభజనలకుస్థానంఇవ్వండి

శ్రీవాణి సాంస్కృతిక సంస్థ కొందుర్గు మండల శాఖ అంతరంగ శాంతికి హరినామ సంకీర్తన మార్గంషాద్ నగర్ సెప్టెంబర్ 26(ప్రజా గొంతుక )"భజన అనేది కేవలం సంగీతం కాదు, మనసును మలిచే ఆధ్యాత్మిక యోగం" అని శ్రీవాణి సాంస్కృతిక సంస్థ కొందుర్గు మండల శాఖ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీవాణి సంస్థ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట శ్రీ భవానీ మాత ఆలయంలో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల భాగంగా గురువారం సాయంత్రం ఘనంగా హరినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలికట్ట శ్రీ భవానీ మాత ఆలయం ఆవరణలో భక్తులంతా కలిసి భజనలలో తలమునకలయ్యారు. శ్రీమాతను అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం హరినామ ఘోషలతో మారుమోగి భక్తి తరంగమై విరాజిల్లింది. శ్రీవాణి కమిటీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ… "రోజువారీ జీవితంలో నిత్యం భజనలకు ప్రాధాన్యం ఇస్తే ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుంది. హరినామ సంకీర్తన ద్వారా కలిగే ఆత్మీయత అంతరంగానికి శాంతి, జీవితానికి సద్బుద్ధి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రామనామం రెండు అక్షరాలుగా చిన్నదే అయినా లోకానికి అపారమైన మంగళాన్ని అందిస్తుంది. భక్తులు ప్రేమతో ధ్యానిస్తే అనేక సద్వర్గములు లభిస్తాయి. అహర్నిశలు భగవన్నామంలో లీనమయ్యే వారు నిజమైన సుఖసంపదలు అనుభవిస్తారు" అని వివరించారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల శాఖ భక్తులు పద్యాలు, కీర్తనలు, జ్ఞాపక గీతాలు ఆలపిస్తూ వాతావరణాన్ని భక్తిరసమయం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అమ్మవారి గర్భగృహంలో దీపారాధన చేసి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులందరూ జపమాలలో రామనామాన్ని జపిస్తూ ఆలయంలో సాంప్రదాయ భజన బృందం పాటలకు అడుగులు వేసి నృత్యరూపంలో భక్తి వ్యక్తపరిచారు. అనంతరం కమిటీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ… "ఇప్పటి యుగంలో కల్లోలాలు, మానసిక ఒత్తిడులు అధికమైపోతున్న తరుణంలో ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో కొంతసేపు అయినా భజనలకు సమయాన్ని కేటాయించాలి. భజనలో లీనమయ్యే వారికి భగవత్సన్నిధి లభిస్తుంది. నిజమైన ఆధ్యాత్మిక మార్గం భజనే" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి సాంస్కృతిక సంస్థ కొందుర్గు కమిటీ సభ్యులు, నర్సింలు, గౌరి శంకర్, శివ శంకర్, రాజు, భీమయ్య, ఎస్ రాజు, పవన్ కుమార్, సురేందర్, మహేందర్, నందు, హరిదర్, శివ, పరంధాములు గౌడ్, ఇస్తారి, ఆలయ కమిటీ పెద్దలు, భక్తజనులు విశాలంగా పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...

-ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. ఎస్.డి.రాజు ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి. రాజు ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటాని కి పూలమాల వేశారు . ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు మాట్లాడు తూ.. చాకలి ఐలమ్మ వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తి వారి జీవనాధారం 1940-44 మధ్య కాలంలో విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి మరియు రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెం డా పట్టింది. ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్ల డానికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరని అంటూ మాట ల్ని తూటాలుగామలుచుకొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రధాన భూమిక వహించిందని, చాకలి ఐలమ్మ పోరాట పటిమను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళా కళాశాల పేరును వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేశారని చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు జయంతి కార్యక్ర మంలో లెక్చరర్లు శ్రీదేవి రాఘవేంద్ర జయరాజు ఆయేషా భరత్ కుమార్ సుప్రజా నాన్ టీచింగ్ సిబ్బంది గోపాల్ మోహన్ నరసింహులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని.



# ఆదివాసి గ్రామాలకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ప్రజా గొంతుక సెప్టెంబర్ 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు దాదాపు సుమారు 30 గ్రామాల ఆదివాసి ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు అత్యవసర ప్రయాణలకు, విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్ళుటకు ప్రయివేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తుందని రహదారి సక్రమంగా ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు సర్వీసులు లేకపోవడం విడ్డూరమని ఆరోపించారు. గత 25 సంవత్సరాల క్రితం భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు బస్సు సౌకర్యం ఉండేదని రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో బస్సు సర్వీసులు బంద్ అయ్యాయని మళ్ళీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు, పాయం అమల, వూకంటి రవికుమార్, గౌరీ లక్ష్మీ, రావుల పుల్లాయ్య, కాకర్ల సుధాకర్, పుప్పాల హరినాద్ మరియు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి మహోత్సవములు : భక్తులకు శుభ ఆహ్వానం!! " శ్రీశ్రీశ్రీ కాళీమాత దేవాలయ అభివృద్ధి కమిటీ".

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:26:: మద్దూరు న్యూస్:: శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల పూజలో భాగంగా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామం, శ్రీ కాళీమాత దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల పూజలు గ్రామ ఆలయ అర్చకులు ఆగచారి మరియు అజయ్ లతో, ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీశ్రీశ్రీ కాళీమాత దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క శరన్నవరాత్రుల పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకోవాలని, శుభ ఆహ్వానం తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఆదివారం దుర్గామాతకు శ్రీ మహంకాళి అమ్మవారు శ్రీ కాళీమాత దేవి అలంకరణలో మరియు సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణలో, మంగళవారం గాయత్రి దేవి అలంకరణలో, బుధవారం అన్నపూర్ణ దేవి అలంకరణలో, మరియు గురువారం మహాలక్ష్మి దేవి అలంకరణలో, శుక్రవారం శ్రీ లలితా దేవి అలంకరణలో, భక్తులకు దర్శనం ఇచ్చారని, నేడు శనివారం రోజు శ్రీ మహా చండి దేవి అలంకరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకోవాలని వారు కోరారు. అదేవిధంగా ఆదివారం శ్రీ సరస్వతి దేవి అలంకరణ, సోమవారం శ్రీ దుర్గా దేవి అలంకరణ, మంగళవారం శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణ, బుధవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో యధావిధిగా భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకొని దర్శనం తీసుకోవలసిందిగా భక్తులకు తెలియజేశారు. ప్రతిరోజు సుప్రభాత సేవ ఉదయం 4 గంటలకు ప్రారంభం అవుతుందని, అనంతరం అభిషేకం ఉదయం 11 గంటలకు శ్రీ చక్ర అర్చన మరియు కాళీ పూజ అనంతరం ప్రసాద వితరణ, తదుపరి 12 గంటలకు సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమాలను నిర్వహించామని, అదేవిధంగా 28.09.2025 ఆదివారం పుస్తక పూజ, పిల్లలతో సరస్వతి పూజ, మరియు 02.10.2025 గురువారం విజయ దశమి శమి పూజ(జమ్మి పూజ) వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీశ్రీశ్రీ కాళీమాత దేవాలయం వారు తెలియజేశారు.



# -చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడుదాం...

– టిపిసిసిసోషల్ మీడియా కో-ఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రెటరీ ధరూర్ రవి. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26( ప్రజా గొంతుక )భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధరూర్ రవి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చాకలి ఐలమ్మ ఉద్యమించారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి మహానీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సి.శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ సవారన్న, కంసలి రవి, మల్లీ, కరంరవి, పరుశరాముడు, నరేంద్ర, సాయన్న తదితరులు ఉన్నారు






## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా

# వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ( ప్రజా గొంతుక): తెలంగాణ వీర వనిత, ధైర్య శాలి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..నిరంకుశ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని, మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగాతీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్. ఐ వెంకటేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ అధికారులు, ఐటీ, డీసీ అర్బీ, ఎస్బి విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ చరిత్రలో అణగా రిన వర్గాలఆ త్మగౌర వం

# ధైర్యం,పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవనారి చాకలి ఐలమ్మ...

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన... గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి...బిబాసు హనుమంతు నాయుడు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా గొంతుక ):నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై,ఆమె విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరంవారిని కమిటీ సభ్యులు శాలువ కప్పి,మెమొంట్ ఇచ్చి ఘనంగా సత్కరించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డిఈసందర్భంగామాట్లాడుతూ..చాకలి ఐలమ్మ జయంతి శుభా కాంక్షలు తెలిపారు.చాకలి ఐలమ్మ పోరాట పటిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు.ఐలమ్మ పోరాటం ఫలితంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలననుదహించివేసిందన్నారు.నాలుగు వేల మంది అమరుల త్యాగాలతో తెలంగాణ చరిత్ర తిరగరాసిందని,10లక్షల ఎకరాల భూ పంపిణీకి ఆమె పోరాటమే నాంది పలికిందన్నారు.ఐలమ్మ ఆశయసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి,బీచుపల్లి,రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,అబ్రహం,డి.శేఖర్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,ఆంజనేయులు,చాకలి శ్రీనివాసులు,పరుష,వీరేష్,మరియుపార్టీనాయకులు,కార్యకర్తలు,జిల్లా రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలిఐలమ్మవిగ్రహాన్నిఆవిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల పట్టణం తంగడపల్లిలో తెలంగాణ వీరనారి,సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెళికంటి సత్యంతో కలిసి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయి ఉండి భూమి కొరకు, భుక్తి కొరకు ఆమె చేసిన పోరాటం గొప్పదని ఆ రోజుల్లో పేదల పక్షాన పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేసినప్పుడే సమాజంలో పేదరికం ఉండదు.కులం మతం గొప్పది కాదు, గొప్ప కులం లో పుట్టినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారు వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్లు అవుతారు కులాన్ని బట్టి కాదు.అందరినీ ఆదరించి అందరి బాగోగులు చూస్తూ పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో నిలిచిపోతారు.రాజకీయ నాయకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలి.ఐలమ్మ స్ఫూర్తితో రెయింబవళ్ళు కష్టపడి మునుగోడు నియోజకవర్గంను రాష్ట్రం లోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని అన్నారు.



# . వృత్తి దారులు అందరూ వృత్తిని కాపాడుకోవాలి...

-టెక్నాలజీ రావడం వలన వృత్తి అంతరించిపోతుంది!! జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలోని కృష్ణారెడ్డి బంగ్లా వీధిలో ఉండే వడ్డే నరసింహులు మాట్లాడుతూ.. వృత్తిదారులు వృత్తిని కాపాడుకోవాలి, మరియు వృత్తిదారులకు ప్రభుత్వం పరంగా ప్రోత్సహించి సబ్సిడీలు బ్యాంకు లోన్లు వృత్తిదారులకు సంబంధించిన సామాగ్రి సబ్సిడీ ద్వారా అందజేయాలి అని ఆయన అన్నారు. ఈ మధ్యకా లంలో టెక్నాలజీ పెరిగినందున మా వృతి అంతరించిపోతుందని ఆయన వృత్తిదా రులకు గుర్తు చేశారు. అలాగే వృత్తులను నమ్ముకుంటేనే వృత్తి దారులకు జీవన ఆధారంగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ వృత్తులు పూర్వకాలం నుండి ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలలో బూట్లు,గంపలు, పొరుకలు, ఇతరత్రా వస్తువులు అమ్ముతూనే ఉన్నారు వృత్తి దారులు. మరియు వృత్తి నైపుణ్యం అనేది చాలా సృజనాత్మకమైనది, కళాత్మకమైనది. ఇటువంటి వృత్తిని అభివృద్ధి చేసే బాధ్యత మన అందరిదీ ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మా వృత్తులకు న్యాయం చేయడం లేదు అని అంటు న్నారు. మావృత్తి నైపుణ్యం అంతరించి పోకుండా కాపాడాలి ప్రభు త్వాలు అని ఆయన అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎబివిపి విద్యార్థులను ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా కమ్యూనిటీ హాల్ లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ వామపక్ష విద్యార్థి సంఘాల విద్యార్థులపై విజయం సాధించిన ఎబివిపి విద్యార్థులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎబీవీపీ జాతీయ సంస్థా కార్యదర్శి ఆషిష్ చౌహాన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.. మాట్లాడుతూ యూనివర్సిటీ లో విజయం సాధించి విద్యార్థుల సమస్యలు తీర్చడం లో కీలకపాత్ర పోషించనున్న మీకందరికీ అభినందనలు అంటూ వారి విజయ కీర్తిని ప్రశంసించారు. ప్రెసిడెంట్‌గా శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్‌గా దేవేంద్ర, జనరల్ సెక్రటరీగా శృతి, జాయింట్ సెక్రటరీగా సౌరబ్ శుక్ల, స్పోర్ట్స్ సెక్రటరీ గా జ్వాల ప్రసాద్, కల్చరల్ సెక్రెటరీ గా వీనస్ విజయం సాధించారు. స్కూల్ స్థాయిలో కౌన్సిలర్లు, బోర్డు మెంబర్లలో విజయం సాధించి ఏబీవీపీ మెజారిటీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసింది అన్ని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులంతా ఏకతాటిగా నిలిచి గత ఆరు సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ మరియు లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన స్టూడెంట్ యూనియన్ ఫెయిల్యూర్లను ఎండగడుతూ ఎబివిపి ని గెలిపించిన విద్యార్థులు. వామపక్ష విద్యార్థి సంఘాలు కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అనుబంద విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ తో చేతులు కలిపి ఏబీవీపీని ఓడించాలని అనేక కుట్రలకి ఈ విజయం చెంపపెట్టు లాంటిది. ఈ దేశంలోని యువతకి ఈ ఎన్నికల ద్వారా జాతీయవాదమే దేశానికి భద్రత అని మరొక్కసారి నిరూపించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు.వామపక్ష విద్యార్థి సంఘాలకు అడ్డాగా చెప్పుకునే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భారీ మెజారిటీ మధ్యలో ఏబీవీపీ ప్యానెల్ విజయం సాధించడం చూస్తుంటే వామపక్ష విద్యార్థి సంఘాలకు, వామపక్ష భావజాలానికి ఈ దేశంలో నూకలు చెల్లాయానే విషయం ఈ విద్యార్థి సంఘ ఎన్నికల ద్వారా తేటతెల్లమవుతుంది. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ కి నోట కంటే తక్కువ ఓట్లు రావడం చూస్తుంటే కాంగ్రెస్ సిద్ధాంతానికి, వారు చేస్తున్న విషప్రచారానికి విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో కాంగ్రెస్ రాజకీయాలను తిప్పికొట్టినట్లు ఉంది. క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ విషయంలో ఏబీవీపీ ముందుండి పోరాడిన తీరును మరియు నిరంతరం విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తించి విద్యార్థులు ఏబీవీపీకి పట్టం కట్టారు అని పేర్కొన్నారు. మీకు ఏ అవసరం ఉన్నా మేము అండగా ఉంటామని భరోసానిచ్చాడు. ఎప్పుడైనా తనవద్దకు రావొచ్చని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, రాందీన్,రంగారెడ్డి జిల్లా అర్బన్ వైస్ ప్రెసిడెంట్ మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సేవ పక్షం కన్వీనర్ గంగల రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంత నాయక్, సీనియర్ నాయకురాలు వరలక్ష్మి, ధీరజ్, సీనియర్ నాయకులు శ్రీరాములు, తిరుపతి,ప్రసాద్, రంగస్వామి, రమేష్, నిఖిల్ యాదవ్,డివిజన్ నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



-ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 26/ కొత్తగూడెం :తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలను కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం.షాలెం రాజు ముఖ్య అతిథిగా, సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి విశిష్ట అతిథిగా విచ్చేశారు.ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంబురాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం. ఏం.షాలెం రాజు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగలో వివిధ రకాల పూలు కలిసి ఒక బతుకమ్మగా పేర్చినట్లుగా, సింగరేణి సంస్థ కూడా ఒక కుటుంబంగా కలిసి ఉంటుందని తెలియజేశారు.జి.ఎం. కార్యాలయ మరియు ఇతర కార్యాలయ ఉద్యోగినులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు బతుకమ్మ పాటలపై నృత్యాలు చేస్తూ, సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా, కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి మాట్లాడుతూ... శనివారం .27.09.2025 నాడు నిర్వహించబోయే ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలలో ఉద్యోగులు, మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 27వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి బతుకమ్మలను పేర్చి తెచ్చిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ మరియు 10 కన్సోలేషన్ బహుమతులు బహుకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ వేడుకల్లో జి.ఎం. ఏం.షాలెం రాజు, సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి, పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సభ్యులు

# చార్మినార్ జోన్ లో కలపండి..







ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 26) మెదక్ జిల్లా ను చార్మినార్ జోన్ లో కలపాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు పాపన్నపేట ఆర్ఐ నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేతజేశారు. ఈకార్యక్రమంలో పాపన్నపేటడిప్యూటీ తహశీల్దార్ చరణ్ సింగ్,ఆర్ఐ నాగరాజు,శరత్,ఈజీయస్ సిబ్బంది రాము,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమహాలక్ష్మిదేవిగాదర్శన మిచ్చిన గాయత్రి అమ్మవారు.

ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవాలయంలోఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు,రావూరిసరేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళసోదరీమణులు విశ్వా వసు నామ సంవత్సరదేవీశరన్నవ రాత్రిఉత్సవాలలోభాగంగా(ఐదవ)రోజుగాయత్రి అమ్మవారినిరూ51లక్షల 51 వేల 551రూపాయల నోట్లతోశ్రీమహాలక్ష్మిదేవిగాఘనంగాఅలంకరించడంజరిగింది.ప్రాతఃకాలం నుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు.అలాగేసాయంత్రంసమయంలోఆర్యవైశ్యసోదరీమణులందరరాకూడా,బతుకమ్మఉత్సవాలుఅంగరంగవైభవంగా,నిర్వహించడం జరిగింది. పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాదవితరణలుచేసిఅనంతరంఅన్నదానకార్యక్రమంఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మబి 130వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు.చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు

# తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాణి అమ్మ వారి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలోతుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, పవన్ గుప్త, పాండు, రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 26 (ప్రజాగొంతుక) : శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చందానగర్ డివిజన్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని అమ్మవారి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, మారబోయిన రాజు యాదవ్, సుప్రజ ప్రవీణ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, మధుకర్, శేఖర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ ను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి 17వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రతిష్టించి కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నేటి అమ్మవారి ప్రతిరూపం కుంకుమార్చన లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్, నిమ్మల వెంకన్న, గంజి సంతోష్, టీచర్ మధుసూదన్, టీచర్ లింగయ్య, సునీత, లక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం27 సెప్టెంబర్2025



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుదుల సిద్దయ్య కుమారుని వివాహానికి హాజరైన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డిబచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,మట్టి బాలరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకల రమేష్, గోలకొండ నాగరాజు, జేరిపోతుల మధు, కొమ్ము నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి




ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కేంద్రంలో 130వ జయంతి కార్యక్రమం శుక్రవారం రోజున నిర్వహించగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు ఆరెళ్ల భాస్కర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట రజక సంఘం అధ్యక్షులు దేవరకొండ వెంకటేష్ ,బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,రజక సంఘం నాయకులు,వెంకటయ్య, బలరాం, శ్రీనివాస్, నర్సయ్య, రమేష్, నాగరాజు, క్రాంతి, మహేష్, బాను, నరేందర్, బిజెపి నాయకులు చక్రపాణి,కనకయ్య, భాస్కర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో పర్యటించిన సీపీ అవినాష్ మొహంతి



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 26 (ప్రజాగొంతుక) : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి శుక్రవారం గంగారం వాటర్ లాగింగ్ పాయింట్, మై హోమ్ మంగల రైల్వే అండర్ బ్రిడ్జ్‌తో పాటు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటి మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైతే వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయాలని ఆదేశించారు. అలాగే,నీరు తొలగించడానికి జీహెచ్ఎంసీ, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్షీణించే అవకాశం ఉన్న బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సజావుగా నడవడానికి, ముఖ్యంగా బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందిని ఆదేశించారు.



# ఘనంగా మహా అన్నదానం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ,సాల్వపూర్ గ్రామంలో శు క్రవారం ఐదవ రోజు సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి కృప కటాక్షాలు పాడిపంటలు, పిల్లలు, గ్రామ ప్రజలందరు చల్లగా చూడాలని వేడుకున్నారు. అమ్మ వారికి తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల అలంకరణ భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగాలని భక్తులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మహిళలు, పిల్లలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన వంగాల నారాయణరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి - నారాయణరెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ధైనంపెల్లి సుమన్, వైనాల రాజేందర్ నాయకులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ఆదర్శనీయం



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (సెప్టెంబర్ 26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల ఆక్రమాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు. ఆమె పోరాటం బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గదర్శకమైందని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమం అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, అధికార ప్రతినిధి చిందం రవి, నాయకులు దుబాయ్ కృష్ణమూర్తి, వరదరాజు, మారపల్లి కటయ్య, చింతలరై పాల్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.